



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

ఆదివారం 18-01-2026 పేజీలు : 15


# 28న విశాఖలో క్రికెట్ మ్యాచ్

➩ టి20 మ్యాచ్ కు వేదిక కానున్న విశాఖ ఏసీఏ-విడిసిఏ స్టేడియం ➩ నాల్గో టి 20 వార్ ➩ భారత్ - న్యూజిలాండ్ ల మధ్య పోరు




2వ పేజీలో

# ఐఎఫ్ఆర్ ఈవెంట్‌కు సీపీ వ్యూహం



3వ పేజీలో

➢ ఫిబ్రవరి 14 నుంచి 25 వరకు మూడు అంతర్జాతీయ మెగా ఈవెంట్లు
➢ బందోబస్తు ఏర్పాటుపై సమీక్షించిన సిపి

# కేజీహెచ్‌లో పైసా వసూల్?




2వ పేజీలో

➩ వార్డు వార్డున అవినీతి తాండవం..! ➩ రోగులకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం ➩ సమయపాలన పాటించని వైద్యులు, సిబ్బంది ➩ వివిధ విభాగాల్లో తాగునీటికి ఇక్కట్లు ➩ వేధిస్తున్న పరికరాల కొరత..! ➩ రోగులను దోచుకుంటున్న సిబ్బంది ➩ పైసా ఇస్తేనే పనులు ➩ జిల్లా కలెక్టర్ కు బాధితుల ఫిర్యాదు ➩ విచారణ అనంతరం సానిటేషన్ వర్కర్ తొలగింపు

# తిలారు రైల్వే స్టేషన్‌లో బ్రహ్మపురం హాల్ట్




6వ పేజీలో

# భీమిలి లో టిడిపి- వైసిపి హై డ్రామా



3వ పేజీలో

■ రాత్రికి రాత్రి కరెంటు తీసి ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు ■ అనుమతులు లేకుండా జీవీఎంసీ పార్కులో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు
■ వైయస్సార్ విగ్రహం కూడా ఏర్పాటు చేస్తామంటున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ
■ పోలీసుల చొరవతో సద్దుమనిగిన వివాదం

# కేజీహెచ్ లో పైసా వసూళ్లు..?

(విశాఖపట్నం : మేజర్ న్యూస్)

ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయిని కింగ్‌జార్జి ఆస్పత్రిలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. శిథిల భవనాలు, పరికరాల కొరత,

ఇతర సమస్యలు ఓవైపు పీడిస్తుండగా... మరో వైపు వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం... రోగులకు సమయానికి అందని వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలకు ఎదురుచూపులు.. ఇలా అనేక అవస్థల మధ్య ఆస్పత్రి నడుస్తోంది.ముఖ్యంగా ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది పైసలు ఇస్తే కానీ పని చేయమంటూ మారాం చేస్తున్నారు. వీల్ చైర్ మీద లేదా స్టేచర్ల మీద రోగులను వివిధ విభాగాలకు తరలించేటప్పుడు లేదా టెస్టల కోసం తీసుకెళ్లేటప్పుడు రూ. 500 నుంచి 1000 రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నారు.అదే మృతదేహాన్ని తరలించే సమయంలో వాహనాలలో ఎక్కించేటప్పుడు వెయ్యి రూపాయల నుంచి 3000 రూపాయల వరకు మృతుల బంధువుల దగ్గర అడ్డగోలుగా వసూలు చేస్తున్నట్లు బహిరంగ ఆరోపణలు ఉన్నాయి.ఎక్కువగా కేజీహెచ్ లో పనిచేసే కింద స్థాయి సిబ్బంది చేతివాటం చూపిస్తూ రోగులకు చుక్కలు చూపిస్తున్నారు.ప్రభుత్వ పెద్దాసుపత్రిలో ఉచిత వైద్యం అందించాల్సి ఉండగా ఇక్కడ సిబ్బంది నియమ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి ప్రజల జేబులను గుల్ల చేస్తున్నారు.

### అవినీతి శానిటేషన్ వర్కర్ సిరిపురాపు మధు విధుల నుంచి తొలగింపు..

బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీరియస్ గా స్పందించిన జిల్లా కలెక్టర్ అవినీతికి పాల్పడుతున్న ఉద్యోగి పై చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో తక్షణమే అతనిని విధుల నుంచి తొలగించడం జరిగింది. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ కెజీహెచ్‌లోని బర్న్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ వార్డును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రోగులతో, వారి సహాయకులతో నేరుగా మాట్లాడారు. ఆ సమయంలో కొంతమంది క్లాస్-4 సిబ్బంది రోగుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు రోగుల తరపు బంధువులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తీవ్రంగా స్పందించిన కలెక్టర్, తక్షణమే విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేజీహెచ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జరిపిన ప్రాథమిక విచారణలో, క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ లిమిటెడ్ (ముంబై) సంస్థ ద్వారా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న సిరిపురాపు మధు అనే శానిటేషన్ వర్కర్, రోగుల సహాయకుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు నిర్ధారణ కావడంతో, పరిపాలనాపరమైన కారణాల దృష్ట్యా అతడిని వెంటనే విధుల్లోంచి తొలగిస్తున్నట్లు క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ లిమిటెడ్ (ముంబై) సంస్థ జోనల్ ఇన్‌చార్జ్ ఎం.రామ సుబ్బారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల కాపీలను కేజీహెచ్ సూపరింటెండెంట్, జిల్లా కలెక్టర్‌కు కూడా అందజేసినట్లు ఆయన తెలిపారు.

### కేజీహెచ్ సూపరింటెండెంట్, బర్నింగ్ వార్డు అధికారులపై చర్యలు తీసుకోవాలి..?

ఔట్సోర్సింగ్ సానిటేషన్ ఉద్యోగి అక్రమాలకు పాల్పడుతున్న విషయం సంబంధిత కేజీహెచ్ అధికారుల దృష్టికి బాధితులు తీసుకెళ్లినప్పటికీ స్పందించకపోవడంతో కలెక్టర్ నేరుగా వారు ఫిర్యాదు చేయడం జరిగింది.కే జి హెచ్ లో పర్యటించి రోగులనుంచి పలు వివరాలను అడిగి తెలుసుకున్న సమయంలో అవినీతి ఉద్యోగి పై బాధితులు ఫిర్యాదు చేశారు.కలెక్టర్ సీరియస్ గా స్పందించడం, వెంటనే ఆ ఉద్యోగిని తొలగించడం చక చక జరిగిపోయింది.అసలు ఆ విభాగంలో అటువంటి సిబ్బందిని



నియమించేటప్పుడు అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది.అతను అక్కడ అవినీతికి పాల్పడుతూ ఉన్నాడంటే ఆ విషయం సంబంధిత విభాగం అధికారులకు, వైద్య సిబ్బందికి, అలాగే కేజీహెచ్ సూపరింటెండెంట్ కు తెలిసి ఉంటుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.అలాంటి ఉద్యోగులు అక్కడ పని చేయడానికి కారణమైన సంబంధిత విభాగం అధికారులకు, వైద్య సిబ్బందికి, అలాగే కేజీహెచ్ సూపరింటెండెంట్ పై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. వీరే సక్రమంగా విధులు నిర్వహిస్తే అక్కడ ఎటువంటి అవినీతి జరిగే అవకాశం ఉండేది కాదని అంటున్నారు.ఇప్పుడో ఒక ఔట్సోర్సింగ్ సానిటేషన్ సిబ్బందిని విధుల నుంచి తొలగించారు.అతని ప్లేస్ లోకి వచ్చిన మరొక ఉద్యోగి అదే అవినీతి చేరిన గ్యారెంటీ ఏంటి అంటూ రోగుల బంధువులు కూడా ప్రశ్నిస్తున్నారు.సూపరింటెండెంట్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

### ప్లాస్టిక్ సర్జరీ బర్నింగ్ వార్డులో పెరుగుతున్న అవినీతి..?

కేజీహెచ్ లో ప్లాస్టిక్ సర్జరీ బర్నింగ్ వార్డుతో పాటు సుమారుగా అన్ని వార్డులలో కూడా అవినీతి పెరుగుతుంది. ప్లాస్టిక్ సర్జరీ బర్నింగ్ వార్డు అనేది అత్యంత పరిశుభ్రంగా ఉండవలసిన వార్డు.ఈ వార్డులో డ్రెస్సింగ్ చేయడం కట్టు కట్టడం అనేది అవుట్ సోర్సింగ్ సానిటేషన్ సిబ్బందితో అసలు చేయరాదు. అక్కడ ఉన్న నర్సింగ్ సిబ్బంది లేదా ట్రైన్ అయిన వార్డ్ బాయ్ లతో లేదా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగులతో చేయించవలసిన పనిని ఒక ఔట్సోర్సింగ్ సానిటేషన్ సిబ్బందితో చేయిస్తే అతను ఎంత శుభ్రంగా పని చేయగలడు, ఎలా చేస్తాడు అనే దానిపై విమర్శలు వస్తున్నాయి. ఔట్సోర్సింగ్ సిబ్బంది ఆ పని చేస్తున్నారంటే అక్కడ ఉన్న అధికారులు చెప్పడం వల్లే ఆ సిబ్బంది చేస్తున్నట్లు తెలియ వస్తుంది. అలాంటి ఉద్యోగి డబ్బులకు కక్కుర్తి పడి తప్పనిసరిగా రోగి బంధువుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూ ఉండటం జరుగుతుంది. కింద స్థాయి సిబ్బంది అవినీతికి పాల్పడితే కచ్చితంగా ఆ విభాగము అధికారులు అక్కడ సిబ్బంది అలాగే సూపరింటెండెంట్ పై చర్యలు తీసుకోవాలి.

### వైద్య సేవలలో నిర్లక్ష్యం !!..

ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలు, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి కేజీహెచ్‌కు ప్రతిరోజూ వందలాది మంది రోగులు వస్తుంటారు. అయితే ఇక్కడ నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఇప్పటికీ అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా కీలక విభాగాల్లో వైద్యుల కొరత వేధిస్తుండడం, రోగులకు సమస్యగా మారింది. ఆస్పత్రిలో 30కిపైగా విభాగాలుండగా, సుమారు పదికిపైగా విభాగాల్లో ప్రొఫెసర్లు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ల కొరత ఉంది. సూపర్ స్పెషాలిటీ వంటి విభాగాల్లో అధునాతన వైద్య పరికరాలకు కొరత పీడిస్తోంది. పెరుగుతున్న రోగులు సంఖ్యకు అనుగుణంగా విభాగాలను, వార్డులను పెంచాల్సి ఉండగా, ఆ దిశగా ఎలాంటి చర్యలు కనిపించడం లేదు. నర్సింగ్, ఇతర సిబ్బంది సంఖ్యకూడా తక్కువగానే ఉంది.దీనికి తోడు ఇక్కడ పెరుగుతున్న అవినీతి రోగులపాలిట శాపంగా మారింది.

### సిబ్బందిపై పర్యవేక్షణ నిల్..

వైద్యులు, సిబ్బందితోపాటు వార్డు బాయ్‌లు, ఇతర సిబ్బంది ఇష్టానుసారంగా పనిచేస్తారన్న ఆరోపణలున్నాయి. చాలా మంది వైద్యులు విధి నిర్వహణ సమయంలో తమ క్లినిక్‌లు, ప్రైవేటు ఆస్పత్రుల్లో పనిచేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వాలు మారుతున్నా వీరి వ్యవహారశైలిలో మార్పు కనిపించడం లేదు. కింది స్థాయి సిబ్బంది రోగులతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కొందరు డబ్బులు డిమాండ్ చేయడంతో పాటు, ఇవ్వకుంటే సేవలు అందించని పరిస్థితి నెలకొంది. కీలక మందుల సరఫరాలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చాలా సమయాల్లో రోగులు అధిక ధరలకు బహిరంగ మార్కెట్‌లో మందులు, శస్త్రచికిత్స పరికరాలను కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితులున్నాయి. దీనికి తోడు గతంలో ఎన్నడూ లేని విధంగా కేజీహెచ్ వివాదాలకు కేంద్రంగా మారింది.

### ఇబ్బందులకు చెక్ చెప్పేలా చర్యలు తీసుకోవాలి..

ఆస్పత్రిలోని క్యాజువాల్టీ నుంచి, వార్డుల్లో చేరిన తరువాత వరకు రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వార్డుబాయ్‌లు సక్రమంగా పనిచేయకపోవడం, డబ్బులు డిమాండ్ చేయడం, లేదంటే రోగిని పట్టించుకోకపోవడం లాంటి సంఘటనలున్నాయి. వార్డుల్లో చేరేందుకు, పరీక్షల నిమిత్తం వార్డుల నుంచి ల్యాబ్‌లు, ఇతర పరీక్ష కేంద్రాలకు వెళ్లేందుకు రోగుల సహాయకులే వీల్‌చైర్లు, స్ట్రెచర్లపై తరలించాల్సిన దుస్థితి ఎదురవుతోంది. దీనిపై ఎన్ని ఫిర్యాదులు చేసినా అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని రోగుల బంధువులు విమర్శిస్తున్నారు. అడపాదడపా చర్యలు తీసుకున్నా సిబ్బంది పని తీరులో ఎలాంటి మార్పు కనిపించడం లేదు.

### తాగు నీటికీ సమస్య..

కేజీహెచ్‌లోని అనేక విభాగాల్లో తాగునీటి సమస్య వేధిస్తోంది. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన కూలర్లు నిర్వహణ లేక పనిచేయడం లేదు. దీంతో రోగుల బంధువులు బయటి నుంచి నీటిని తెచ్చుకోవాల్సి వస్తోంది. ఆస్పత్రిలోని ఆర్వో ప్లాంటు వద్ద నీటి సరఫరా ఆశించినస్థాయిలో జరగడం లేదు. దీనికితోడు మరుగుదొడ్లు అధ్వానంగా మారడంతో పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతోంది. నిర్వహణను సిబ్బంది పట్టించుకోకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో రోగులతో పాటు వారి సహాయకులు అవస్థలు పడుతున్నారు.కేజీహెచ్ లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# 28న విశాఖలో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్..

**⇨ మ్యాచ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్న అభిమానులు ⇨ టికెట్లు అమ్మకాల పై మళ్లీ అభిమానుల్లో అనుమానాలు!**

(విశాఖ స్పోర్ట్స్ : మేజర్ న్యూస్)

విశాఖలో మరోసారి క్రికెట్ సంబరం కొనసాగనుంది.విశాఖ మధురవాడ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో భారత్ - న్యూజిలాండ్ జట్ల టి20 మ్యాచ్ జరగనుంది. ఈ ఏడాది లో విశాఖలో జరగనున్న తొలి టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఇదే కావడం గమనార్హం.ఈనెల 28న ఈరోజు జట్ల మధ్య రసవత్తర పోరు కొనసాగనుంది.అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ అలాగే అది భారత్ - న్యూజిలాండ్ ల మధ్య జరిగే మ్యాచ్ కావడంతో ఈ మ్యాచ్ తిలకించేందుకు క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.కొత్త ఏడాది అలాగే ఈ ఏడాదిలో మొదటి నెల, విశాఖ వేదికగా ఈ నెలలో జరిగే తొలి మ్యాచ్ కావడంతో అందరిలో మరింత ఆసక్తి పెరిగి.తప్పకుండా ఈ మ్యాచ్ తిలకించాలని ఉవ్విళ్లూరుతున్నారు.ఈసారి జరిగే ఈ మ్యాచ్లో భారత్ సునాయాసంగా విజయం సాధించడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.ఈ మ్యాచ్ ను నిర్వహిస్తున్నట్లు అధికారిక ప్రకటన రావడంతో అభిమానులలో మరింత ఆసక్తి పెరిగింది.మ్యాచ్ సందర్భంగా సంబరాలు చేసుకోవడానికి సిద్ధమవుతున్నారు.విజయం భారత్ దే అనిగర్భంగా చెప్పుకుంటున్నారు.అయితే ఈ మ్యాచ్ నిర్వహణ సందర్భంగాపూర్తిస్థాయిలో పోలీసు బందోబస్తు నిర్వహించేందుకు విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి సన్నద్ధమవుతున్నారు.మ్యాచ్ నిర్వహణ రోజు ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నారు.మ్యాచ్ తిలకించేందుకు వచ్చే అభిమానుల వాహనాలకు సంబంధించి ప్రత్యేక పార్కింగ్ స్థలాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు.అయితే ఇది ఇలా ఉండగాఈసారి క్రికెట్ అభిమానులకు టికెట్ల గండం పై ఉత్కంఠ నెలకొంది.గత మ్యాచ్ లో టికెట్ల వ్యవహారంలో అభిమానులు నిరాశకు గురయ్యారు.ఆఫ్లైన్లో టిక్కెట్లు అమ్మకాలు జరపకుండా ఆన్లైన్లో మొత్తం టిక్కెట్లను అమ్మకాలకు పెట్టారు.టిక్కెట్లు అమ్మకానికి పెట్టిన అరగంటలోపే మొత్తం టికెట్లు సేల్ అవ్వడం ఆశ్చర్యానికి గురి చేసింది.చాలావరకు టిక్కెట్లను బ్లాక్ చేసి విఐపి లకు అందించాలని ఆరోపణలు వచ్చాయి.సామాన్యులకు టిక్కెట్లు అందుబాటులో లేకుండా చేశారని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులపై క్రికెట్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈనెల 28న విశాఖ మధురవాడ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం లో జరగనున్న భారత్ - న్యూజిలాండ్ టి20 మ్యాచ్ సంబంధించి టికెట్లు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆఫ్లైన్లో కూడా విక్రయాలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.సోషల్ మీడియా ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి క్రికెట్ అభిమానులు తమ అభ్యర్థనను విన్నవించుకుంటున్నారు. గతంలో విశాఖలో జరిగిన మ్యాచ్ విషయం లో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ పై అనేక ఆరోపణలు వచ్చాయి.రాజకీయ నేతలకు, డబ్బున్న వాళ్లకు, సెలబ్రిటీలకు ఇచ్చిన ప్రాధాన్యత సామాన్య ప్రజలు కు ఇవ్వలేదని అనేక విమర్శలు కూడా వచ్చాయి.ఆన్ లైన్ పేరుతో దోపిడీ చేశారనే బహిరంగంగా క్రికెట్ అభిమానులు ఆరోపణలు గుప్పించారు.ఈసారి అలా జరగకుండా ఈ మ్యాచ్ ను సామాన్య ప్రజలు కూడా తిలకించే విధంగా టికెట్లను అందరికీ అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.కొన్ని టిక్కెట్లు ఆన్లైన్లో విక్రయించిన, మరికొన్ని టిక్కెట్లు మాత్రం ఆఫ్లైన్లో విక్రయించాలని కోరుతున్నారు.ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ఆలోచించి తగు చర్యలు చేపట్టాలని అభ్యర్థిస్తున్నారు.

# భీమిలి లో టిడిపి- వైసిపి హై డ్రామా



**భీమిలి, జనవరి 17, మేజర్‌న్యూస్:** విశాఖ జీవీఎంసీ భీమిలి జోన్ కాపుల దిబ్బడు పాలెం పరిధిలో కె నగరపాలం జంక్షన్ వద్ద శనివారం టిడిపి,వైసిపి పార్టీల మధ్య వివాదం తలెత్తింది. కే నగరపాలెం జంక్షన్ వద్ద బీచ్ రహదారి సుందరీకరణ పనుల్లో భాగంగా 17 లక్షలు వ్యయంతో జీవీఎంసీ ఏర్పాటుచేసిన పార్కులో చత్రపతి శివాజీ విగ్రహం పక్కన టిడిపి నేతలు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఎప్పటినుండో అదే పార్కులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకుంటున్న టిడిపి నేతలు రెండు రోజుల క్రితం కరెంటు కట్ చేసి రాత్రికి రాత్రే ఎన్టీఆర్ విగ్రహాన్ని చత్రపతి శివాజీ విగ్రహం పక్కన ఏర్పాటు చేసారు. ఇది తెలుసుకున్న 4వ వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వచ్చి జాతీయ నాయకులు విగ్రహం ఏర్పాటు చేసిన చోట రాజకీయ నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేయడం తగదని, ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగించకపోతే వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తామని టిడిపి నేతలతో వాదించారు. విషయం తెలుసుకున్న పోలీసు, రెవెన్యూ, జీవీఎంసీ యంత్రాంగం విగ్రహ ఏర్పాటుకు అనుమతి లేదంటే తొలగించేందుకు సిద్ధమయ్యింది. గొడవ పెద్దగా అవకముందే భీమిలి ఆర్డిఓ సంగీత్ మాధుర్, ఏసీపి అప్పలరాజు , భీమిలి సిఐ బి తిరుమలరావు కూడా హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దీంతో టీడీపీ నాయకులు కూడా వాదనకు దిగారు. మేము ఎప్పటినుండో ఎన్టీఆర్ జయంతి, వర్ధంతి కార్యక్రమంలో ఇక్కడే నిర్వహిస్తున్నామని, కావాలనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాద్ధాంతం చేస్తుందని అధికారులకు తెలిపారు. అక్కడికి చేరుకున్న అధికారులతో 4వ వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు మాట్లాడుతూ టిడిపి నేతలు అధికార బలం చూసుకొని రాత్రికి రాత్రి కరెంటు నిలిపివేసి, విగ్రహం ఏర్పాటు చేయడం అనేది వాళ్ళ యొక్క అధికారం అహంకారానికి నిదర్శనం అని, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు పరోక్షంగా కొంతమంది అధికారులు సహకరిస్తున్నారని, ఇలా అనుమతులు లేని కార్యక్రమాలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకునే వరకు ఎంత దూరమైనా వెళ్తామని తెలిపారు. దీనిపై స్పందించిన అధికారులు ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు ఎటువంటి అనుమతులు లేవని, తక్షణమే విగ్రహాన్ని తొలగించాలని స్థానిక టిడిపి నేతలకు తెలియజేశారు. విషయం తెలుసుకున్న



ఇరు పార్టీ నేతలు సంఘటన స్థలానికి భారీగా చేరుకున్నారు. విగ్రహం తొలగిస్తే ఎట్టి పరిస్థితిలోనూ ఉపేక్షించేది లేదని, ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని అధికారులను కోరారు. ఇందుకు అధికారులు ఒప్పుకోకపోవడంతో, జీవీఎంసీ కౌన్సిల్ లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు తీర్మానం చేయిస్తామని, అప్పటివరకు విగ్రహాన్ని తొలగించకుండా ఇదే చోట ఉంచాలని అధికారులను కోరారు. దీంతో ఇరు పార్టీ నేతలను ఏసీపి అప్పలరాజు చొరవ తీసుకొని అక్కడినుండి పంపించేశారు.

## చీరలు, నిత్యవసరాలు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్



**శృంగవరపు కోట, జనవరి 17, మేజర్‌న్యూస్:** మండలంలోని సీతారాంపురం గ్రామంలో ముక్కనుమ సందర్భముగా గ్రామ సర్పంచ్ మిడతాన చిన్నమనాయుడు గ్రామంలోని 200 మంది మహిళలకు చీరలతో పాటు నిత్యవసరాలను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సన్యాసప్పుడు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పి పి ఎల్ లీగ్ విజేత సాయి టీం



**శృంగవరపు కోట, జనవరి 17, మేజర్‌న్యూస్:** మండలంలోని పోతనపల్లి గ్రామంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న పాతనాపల్లి లీగ్ క్రికెట్ విజేతగా గుంటుపల్లి సాయి టీం నిలిచింది. శనివారం జరిగిన ఫైనల్ లో నాయుడు టీం పై నెగ్గి సాయి టీం కప్పు సాధించింది గ్రామ పెద్దలు కూనిరెడ్డి రాము, కిలపర్తి ముత్యాల నాయుడు, పైల శ్రీను, బూసరి నాయుడు, గేదల పోతయ్య తదితరులు వీరికి బహుమతి ప్రధానం చేశారు ఈ మ్యాచ్ లో మండలంలోని 17 టీములు తలబడ్డాయి.

# ఐఎఫ్ఆర్ ఈవెంట్ కు సీపీ వ్యూహం..

➤ విశాఖ వేదికగా అంతర్జాతీయ పండుగకు సన్నాహాలు ➤ ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్న ప్రభుత్వం ➤137 దేశాల నుండి అతిధిలు రాక ➤ ముఖ్య అతిథిలుగా రాష్ట్రపతి,కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి హాజరు ➤ 3500 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత




**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

విశాఖలో ఫిబ్రవరి నెలలో భారీ కార్యక్రమాలు జరగనున్నాయి.ప్రభుత్వం కూడా ఈ కార్యక్రమాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని సన్నాహాలు చేస్తుంది.ఆంధ్రప్రదేశ్లో జాతీయ, అంతర్జాతీయ కార్యక్రమాలు లేదా సదస్సులు, సమావేశాలు నిర్వహించాలంటే విశాఖ మాత్రమే వేదికగా నిలుస్తూ వస్తుంది.ఇక్కడ అన్ని సౌకర్యాలు పుష్కలంగా ఉండటంతో ఏ కార్యక్రమం నిర్వహించిన విజయవంతం అవుతుందని ప్రభుత్వం భావిస్తుంది.ఈ క్రమంలోనేఫిబ్రవరి నెలలో వరుసగా మూడు మేజర్ ప్రోగ్రాములు విశాఖ వేదికగా జరగనున్నాయి.ఈ కార్యక్రమాల విజయవంతంలో పోలీసులు పాత్ర కూడా కీలకంగా మారింది.దీంతో విశాఖ నగర్ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో శనివారంపోలీస్ కాన్ఫరెన్స్ హాల్లోసమావేశం నిర్వహించి ఆ కార్యక్రమాలకు సంబంధించి పోలీసు అధికారులతో చర్చించడం జరిగింది.ఫిబ్రవరి తేదీ 14 నుండి 25 వరకూ విశాఖ నగరంలో ఐ.ఎఫ్.ఆర్, మిలాన్, ఐయాన్స్-కాన్ క్లేవ్ అఫ్ చీఫ్స్ కార్యక్రమాలు వరుసగా జరగనున్నాయి.ఈ సందర్భంగా సిపి పోలీసు బందోబస్తు పై, భద్రత పై, కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాలపై, పార్కింగ్ ప్రాంతాలపై, నో-డ్రోన్ జోన్ పై, పలు దేశాల ప్రతినిధుల రాక పోకల పై, విశిష్ట అతిథుల సందర్శనలపై, ముఖ్య కార్యక్రమాలు, ముఖ్య అతిథులపై, ముఖ్య అతిథుల రోడ్డు మార్గాలపై, ఇతర అంశాలపై చర్చలు జరిపి తగు కార్యాచరణకు ప్రణాళిక రూపొందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన మూడు కార్యక్రమాలు ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతముగా నిర్వహించడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు ఉమ్మడిగా చేపట్టాలని, నోడల్ ఆఫీసర్స్ నియామకం పై, వాట్స్ అప్ గ్రూప్ ఏర్పాటు పై, కో-ఆర్డినేటర్స్ ఎంపిక పై , జాయింట్ ఆపరేషన్స్ పై, ట్రాఫిక్ మానేజ్మెంట్ పై, జాయింట్ కామాండ్ అండ్ కంట్రోల్ ఏర్పాటు పై తగు సూచనలు ఇవ్వడం జరిగింది..

### 3500 మంది పోలీసులతో భారీ బందోబస్తు.

ఫిబ్రవరి నెలలో వరుసగా నిర్వహించే మూడు కార్యక్రమాలకు సిపి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 16,17 రిహార్సల్స్,18,19 తేదీల్లో ఐఎఫ్ఆర్ కు ముఖ్య అతిథిలు రాక,ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూకు లక్షకు పైగా ప్రజలు హాజరు కానున్న దృష్ట్యా భారీ బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నారు.విశాఖ వేదికగా జరిగే కార్యక్రమాలకు137 దేశాల నుంచి అతిథులు హాజరుకానున్నారు.విశాఖలో ఈ అంతర్జాతీయ పండుగను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

### పూర్తిస్థాయి ఏసిపి లేకపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై కసరత్తు..!!

ఇటీవల ఉన్న హార్బర్ ఏసీపీ పోస్టింగ్ లో ఎవరు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి.పోర్టు,నేవల్ జోన్ మొత్తం హార్బర్ జోన్ లోనే ఉన్నాయి.ఫిబ్రవరి నెలలో నిర్వహించనున్న అంతర్జాతీయ పండుగకు బందోబస్తు ఏర్పాట్లపై ఇప్పటికే సిపి కసరత్తు ప్రారంభించారు.హార్బర్ ఎసిపి పోస్టింగ్ ఇచ్చి ఉంటే కొంత పరిస్థితి మెరుగయి ఉండేది.రాష్ట్రప్రతి, రక్షణ మంత్రి, నేవల్ చీఫ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, వీవీఐపీల రాక, బస హార్బర్ జోన్ పరిధిలోనే ఉండటంతో హార్బర్ జోన్ ఏసీపీ పోస్టింగు ఇప్పుడు కీలకంగా మారింది.సీపీ ఆధ్వర్యంలో ఈ మెగా ఈవెంట్ ఐఎఫ్ఆర్ కు సిద్ధం అవుతున్న తరుణంలో హార్బర్ ఎసిపి నియామకంపై ఇప్పుడు చర్చ జరుగుతుంది.అయితే అంతర్జాతీయ పండుగకు ఇంకా సమయం ఉండడంతో దీనిపై సిపి ఆలోచించి సరైన నిర్ణయం తీసుకుంటారని చర్చ జరుగుతుంది.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం



**ఆనందపురం, జనవరి 17, మేజర్‌న్యూస్:** ఈనెల జనవరి 19, 20, 21వ తేదీన ఆనందపురం మండలం రైతు సేవా కేంద్రాలలో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం యొక్క ముఖ్య ఉదేశ్యం భూమి ఉన్న ప్రతి రైతుకు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్యని ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలు స్వల్ప తరం చేసి మరింత పారదర్శకంగా అందుబాటులోకి తీసుకురావడం కోసం ఈ రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది.అదేవిధంగా ప్రభుత్వం అందించే ఈ కింది దిగు పథకాలు పొందాలంటే కచ్చితంగా 11 అంకెలు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకుని ఉండాలి...1. పీఎం కిసాన్ చెల్లింపులు, 2.పెట్టుబడి సాయం, 3 పంటల భీమా , 4.రాయితీ పై సూక్ష్మ పోషకాలు, 5 అన్నదాత సుఖీభవ 6.రాయితీపై వ్యవసాయంత్రం పరికరాలు, 7 పంట రుణాలపై రాయితీ 8.సూక్ష్మ సేద్యము పై రాయితీ మొదలుకొని వ్యవసాయ శాఖ ద్వారా రాయితీ పొందాలంటే రైతు తప్పనిసరిగా రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాల్సిందిగా వ్యవసాయ శాఖ వారు కోరుతున్నారు...రైతుల నుండి ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవడానికి కావలసిన వివరములు...1.ఆధార్ కార్డ్, 2.ఆధార్ కు అనుసంధానం చేయబడిన మొబైల్. 3.పట్టాదారు పాస్ బుక్ అవసరమని వ్యవసాయ అధికారి సంధ్య రత్నప్రభ తెలిపారు.

## కోడిపందాలు పేకాటలు ఆడితే చట్టపరమైన చర్యలు తప్పవు

### సీఐ సిహెచ్ వాసు నాయుడు



**ఆనందపురం, జనవరి 17 , మేజర్‌న్యూస్:** సంక్రాంతి నేపథ్యంలో కోడి పందాలు పేకాట వంటి జూద క్రీడలను బహిరంగ మద్యపానం వంటి నిర్వహించరాదని ఆనందపురం సీఐ వాసు నాయుడు తెలిపారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. జూదం ఆడుతున్న వారితోపాటు చూస్తున్న వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని చెప్పారు.

# సూర్య అనకాపల్లి జిల్లా

## రామగిరిలో ప్రారంభమైన శ్రీ ధర్మ ఫౌండేషన్ సేవలు

### – భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించిన కర్రి సాయికృష్ణ



**మునగపాక, జనవరి 17, మేజర్‌న్యూస్:** మండలం, లో రామగిరి గ్రామంలో వందల ఏళ్ల చరిత్ర కలిగిన ప్రాచీన శ్రీ రామాలయం ప్రసిద్ధి చెందింది. ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా శ్రీ రాముని తీర్ధ మహోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా, జిల్లా నలుమూలల నుండి వేలాది మంది భక్తులు రామగిరి చేరుకొని కొండపై వెలసి ఉన్న శ్రీ రాముని దర్శించుకుంటారు.సుదూర ప్రాంతాల నుండి భక్తులు నడుచుకుంటూ వచ్చి, మెట్ల మార్గం ద్వారా కొండపైకి చేరుకునే క్రమంలో తీవ్రమైన దాహంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముందుగానే గ్రహించిన శ్రీ ధర్మ ఫౌండేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చొరవ చూపారు.ఈ నేపథ్యంలో, శ్రీ ధర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 85 వాటర్ బస్తాలును ఏర్పాటు చేసి, కొండపైకి వచ్చే భక్తులకు తాగునీటి సదుపాయాన్ని కల్పించారు భక్తులు సేదతీరుతూ, ఎటువంటిఅసౌకర్యం లేకుండా స్వామివారి దర్శనం చేసుకునేలా ఈ సేవా కార్యక్రమం ఎంతో ఉపయోగపడిందని భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కర్రి సాయికృష్ణ మాట్లాడుతూ,శ్రీ ధర్మ ఫౌండేషన్ అనేది రాజకీయాలకు అతీతంగా, ప్రజాసేవే ధ్యేయంగా ఏర్పాటు చేయబడిన సంస్థ. అవసరం ఉన్న ప్రతి చోట, ప్రతి ఒక్కరికీ మా ఫౌండేషన్ సేవలు అందాలన్నదే మా లక్ష్యం. అదే ఉద్దేశ్యంతో రామగిరిలో భక్తుల కోసం తాగునీటి సౌకర్యాన్ని కల్పించాము. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని ప్రాంతాల్లో కొనసాగిస్తాంలి అని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో రామగిరి శ్రీ ధర్మ ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి యువత, పెద్దలు హాజరై, ఫౌండేషన్ సేవలను అభినందించడం విశేషం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు,వికాస తరంగని కన్వీనర్ సరిస శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

### – ఆడారి మంజు



**మునగపాక, జనవరి 17, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ముక్కొనుమ పండుగ సందర్భంగా మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు నాగేశ్వరరావు దంపతులు చేతుల మీదగా శనివారం దుస్తులను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో వీధులు పరిశుభ్రంగా ఉన్నాయి అంటే అది ఒక్క పారిశుధ్య కార్మికుల కారణమని, వారిని సత్కరించి గౌరవించడం మన తెలుగువారి సాంప్రదాయమని అన్నారు.

## సంక్రాంతి సందర్భంగా అక్రమ జూదం, బల్లాటల పై కేసులు నమోదు

### – ఎస్సై పి ప్రసాదరావు



**మునగపాక, జనవరి 17, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండలంలో గత మూడు రోజులుగా కనుమ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మునగపాక మండల పరిధిలో అక్రమంగా నిర్వహించిన బల్లాటలు, పేకాట్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి విస్తృత స్థాయిలో రైడ్లు నరహించామని ఎస్సై పి ప్రసాదరావు తెలిపారు, ఈ దాడుల్లో మొత్తం 15 కేసులు నమోదు చేసి, 31 మందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే ఈ తరహా అక్రమ కార్యకలాపాలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.గ్రామాల వారీగా వారీగా కేసువివరాలు,మునగపాక : 2కేసులు,నాగవరంగ్రామం,3,ఒంపోలుగ్రామం : 3, తోటాడ గ్రామం : 3, రామగిరి గ్రామం : 1కుంచవానిపాలెం గ్రామం : 1, నాగులపల్లి గ్రామం : 1 కేసు మల్లవరం గ్రామం : 1 కేసు పండుగల సమయంలో చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, ప్రజలు పోలీసులకు సహకరించి శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని మునగపాక ఎస్సై పి ప్రసాదరావు,పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా రెండు గ్రామాల్లో తీర్ధ మహోత్సవాలు

### – అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు

### – రసవత్తరంగా సాగిన ఎడ్లబళ్లు ప్రదర్శన



**దేవరాపల్లి, జనవరి 17, మేజర్‌న్యూస్:** మండలంలోని రైవాడ గ్రామ దేవత ఎరకాలమ్మ, ఎన్ జి నగరం నారి తల్లమ్మ పేరంటాల తీర్ధ మహోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచి అమ్మవారి ఆలయం వద్ద ధూప దీప నైవేద్యాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్ జి నగరం గ్రామంలో నారి తల్లమ్మ ఆలయాన్ని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పేరంటాల మధ్యాహ్నం జిల్లా స్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన పోటీలు రసవత్తరంగా జరిగాయి . ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు రూ. 20 వేలు, రూ. 15 వేలు, రూ. 12 వేలు, రూ. 10 వేలు, రూ. 8 వేలు, రూ. 6 వేలు, రూ. 5 వేలు, రూ. 3 వేలు చొప్పున నగదు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రైవాడ ఎరకాలమ్మ తల్లి తీర్ధ మహోత్సవం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తలన రావడంతో రైవాడ జలాశయం సందర్శకులతో కళకళలాడింది.

## ప్రతి ఆదివారం అన్నదానం చేస్తున్న బీసెట్టి చిరంజీవి



**మునగపాక, జనవరి 17, మేజర్‌న్యూస్:** మండలంలో మంగళవరపుపేట, పాటిపల్లి, బీసీ కాలనీ, తదితర గ్రామాలలో ప్రతి ఆదివారం కీర్తిశేషులు బీసెట్టి రామసూరి సన్యాసిరావు ( సీఈఓ పిఎస్ఎస్ మునగపాక ) జ్ఞాపకార్థం భార్య వీర వెంకట శ్రీదేవి,కుమారుడు బి శెట్టి చిరంజీవి గంగాధర్ తన సొంత నిధులతో ప్రతి ఆదివారం సుమారు వందమందికి వారి ఇంటి వద్దకు వెళ్లి ఆకలి తీర్చి, మరియు సంక్రాంతి సందర్భంగా వారికి దుప్పట్లు,దుస్తులు,పంపిణీ చేశారు, ఈ సందర్భంగా బి శెట్టి చిరంజీవి గంగాధర్ నా చిన్ననాటి నుండి నా తల్లిదండ్రులు సేవ చేయడం, బంధుత్వం రిలేషన్, ఆకలి వేసిన వారికి అన్నదానం చేయడం, వంటి చెయ్యాలని నేర్పించారని, మన సంపాదల్లో కొద్ది మేరకు పేదలకు సేవ చేయాలని ఆలోచన నా తండ్రి ద్వారా వచ్చిందని, నా తండ్రి జ్ఞాపకార్థం ఇటు వంటి సేవ కార్యక్రమాలు చేయడం, మరియు నా అమ్మమ్మ తాత అయిన కీర్తిశేషులు మొల్లెటి లక్ష్మీనారాయణ, చెబుతూ ఉండేవారని గుర్తు చేశారు, ఇటువంటి సేవ చేస్తున్న బీశెట్టి చిరంజీవిని మూడు గ్రామాల ప్రజలు అభినందిస్తున్నారు.

## విధులు కు డుమ్మా కొట్టిన సచివాలయ సిబ్బందికి మెమో జారీ

### : ఎండిఓ సీతారామస్వామి



**చోడవరం (రావికమతం), జనవరి 17, మేజర్‌న్యూస్:** ఎటువంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా విధులకు గైర్హాజరు అయిన చోడవరం, పంచాయతీ, సచివాలయ సిబ్బంది కి మెమో జారీ చేశామని ఎండిఓ ఎన్ సీతారామస్వామి తెలిపారు. సోమవారం చోడవరం పంచాయతీ, సచివాలయం 1 డిప్యూటీ ఎండిఓ తో కలిపి తనిఖీకి వెళ్లేమన్నారు. ఈ సమయంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు బిల్లు కలెక్టర్ లక్ష్మి మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది, పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ఎటువంటి సెలవు తీసుకోకుండా విధులకు డుమ్మాకొట్టారని గుర్తించమన్నారు. అలాగే సచివాలయ సిబ్బంది సమయపాలన కూడా పాటించలేదని పలు ఫిర్యాదులు అందే అన్నారు. ఈ మేరకు శనివారం ఒక్కరోజు వేతనం ఎందుకు నిలుపుదల చేయకూడదు సమాధానం ఇవ్వాలని మెమో జారీ చేశామని తెలిపారు.




# పట్టణ పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్న కమిషనర్

: సిఐటియు




**బొబ్బిలి, జనవరి 17, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మున్సిపాలిటీలో 105 మంది కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు వేలాది మంది పట్టణ ప్రజలకు తమ ఆరోగ్యాలను పక్కనపెట్టి ప్రజల ఆరోగ్యం కోసం పనిచేస్తున్నారు. వీళ్లకు నూనెలు, సబ్బులు, యూనిఫారాలు చెప్పులు ఇవ్వాలి. పర్మినెంట్ కార్మికులకు 30 మందికి ఇచ్చి చేతులు దులుపుకున్నారు. దీంట్లో కూడా అవినీతి జరిగింది. నిబంధనల ప్రకారం ఇవ్వకుండా తగ్గించి ఇచ్చారు. పక్కనే ఉన్న సాలూరు, పార్వతీపురంలో పారిశుద్ధ్య కాంట్రాక్టు కార్మికులకు సబ్బులు, నూనెలు ఇచ్చారు. మన మున్సిపాలిటీలో మాత్రం కార్మికులకు ఇవ్వడానికి వీళ్లకు చేతులు రావడం లేదు. అభివృద్ధి పేరుతో లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఎందుకంటే దీంట్లో కమిషన్ భారీగా వస్తుంది. అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి. శంకర్రావు, అన్నారు. చనిపోయిన కార్మికుల 3 కుటుంబాలకు గత సంవత్సరం నుండి వాళ్ళ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వండని సంవత్సర కాలంగా వినతి పత్రాలు ఇస్తూనే ఉన్నా చేయడం లేదు. సాలూరు మున్సిపాలిటీలో చనిపోయిన కుటుంబాలకు పోయిన ఆగస్టులో ముగ్గురు కార్మికుల వాళ్ల పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చారు. బొబ్బిలి మున్సిపాలిటీలో జీవో ఉందా అని చెబుతున్నాను సాలూరు మున్సిపాలిటీలో చనిపోయిన కుటుంబానికి ఏ విధంగా ఇచ్చారని ప్రశ్నించారు. తక్షణమే చనిపోయిన కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని, నూనెలు సభ్యులు యూనిఫారాలు ఇవ్వాలని కార్మికుల సమస్యల పరిష్కారానికి దశలవారీగా ఆందోళన పోరాటాలు చేపడతామని తెలియజేశారు. జనవరి 23 ధర్నా 26 నుండి నిరవధిక సమ్మె పోరాటం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. వాసు ఎం ప్రసాదు ఎం కూర్మారావ్ పాల్గొన్నారు.

## భూ రీ సర్వే గ్రామాలలో రైతులకు ఫిబ్రవరి 2 నుంచి పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



**నెల్లిమర్ల, జనవరి 17, మేజర్‌న్యూస్:** వచ్చేనెల 2 నుంచి భూ రీసర్వే గ్రామాలలో పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తహశీల్దార్ శ్రీకాంత్ వెల్లడించారు. భూ రీసర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాల్లో సవరణలకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని చెప్పారు. నెల్లిమర్ల మండలం కొండగుంపాంలో రైతులకు శనివారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వచ్చే నెల 2వ తేదీ నుంచి పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. తమ పరిధిలోనే కొన్ని సవరణలు చేస్తామని తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు. కార్యక్రమంలో డీటీ సత్యనారాయణ, కూటమి నాయకులు పతివాడ గోవిందరావు, మొయిద లక్ష్మణరావు, పతివాడ పోతునాయుడు, పతివాడ శంకరరావు, రెడ్డి అబద్దం, సర్వేయర్ తుమ్ము అశోక్, నాయకులు పతివాడ గోపి, పతివాడ సూర్యనారాయణ ఉన్నారు.

## చికిత్స పొందుతూ ఆరేళ్ల బాలుడు మృతి



**పూసపాటిరేగ, జనవరి 17, మేజర్‌న్యూస్:** మండలంలోని పేరాపురం 16 వార్డ్ నెంబర్ జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరేళ్ల కనీష్ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు. అచ్యుతాపురం ఫార్మా కంపెనీలో పనిచేస్తున్న శ్రీకాకుళం జిల్లా అదపాక గ్రామానికి చెందిన సిరా కిరణ్ కుమార్ బామ్మర్ది, ఆరేళ్ల కుమారుడు కనీష్ సంక్రాంతి పర్వదినాన ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యలో సారాపురం జాతీయ రహదారి వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి హెరిటేజ్ పాల వ్యాను ఢీకొట్టడంతో కనీష్ కు తీవ్ర గాయాలయ్యాయి. కిరణ్ కుమార్ తో పాటు బావమరిది కూడా గాయాలు కావడంతో ఆసుపత్రిలో చేరారు. చికిత్స పొందిన ఆరేళ్ల బాలుడు కనీష్ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై దుర్గాప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎల్ కోట లో మాస శివరాత్రి సందర్బంగా ప్రత్యేక పూజలు

**లక్క వరపు కోట, జనవరి 17, మేజర్‌న్యూస్:** మండలం లోని ఎల్ కోట మేజర్ పంచాయతీ లో గల శ్రీ వీరభద్ర స్వామి ఆలయం లో వేద పండితులు శ్రీ అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో మాస శివ రాత్రి సందర్భంగా మహాశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రుద్రాభిషేకం ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.



## సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న సర్పంచ్ ఉమా రామలింగేశ్వర రావు.!

- గ్రామస్థులకు ఉచితంగా దుస్తులు పంపిణీ.!



**మెరకముడిదాం, జనవరి 17, మేజర్‌న్యూస్:** మెరకముడిదాం మండలం ఇప్పలవలస గ్రామంలో మండల వైస్సార్సీపీ కార్యదర్శి మరియు స్థానిక సర్పంచ్ బెహరా రమేష్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బెహరా రమేష్ ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన వారికి నగదు బహుమతులు అందజేశారు. అనంతరం సర్పంచ్ బెహరా రమేష్ ఉరఫ్ రామలింగేశ్వర రావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగతో గ్రామ ప్రజలందరూ ఆయు రారోగ్యంతో, భోగభాగ్యాలు కలిగి సుభిక్షంగా ఉండాలని కోరారు . రైతులంతా వ్యవసాయంలో మంచి దిగుబడి రావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ సాంబమూర్తి, ఉప సర్పంచ్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ రాంప్రసాద్ , స్కూల్ చైర్మన్ రామారావు , మాజీ ఆర్. సి. ఎస్. లైన్ మెన్ ప్రసాదరావు , ప్రజా ప్రతినిధులు మురళీధర్ రావు, బురిడి రమేష్ , వెంకటరమణ , రౌతు. రామకృష్ణ ఆర్కే కన్స్ట్రక్షన్స్, మాజీ స్కూల్ చైర్మన్ సంగమేశ్వరరావు, దమరసింగి. సూర్యనారాయణ , గ్రామ అనుబంధ కమిటీ సభ్యులు, విజయనగరం జిల్లా వైయస్సార్సీపీ సోషల్ మీడియా కార్యనిర్వాహక సభ్యులు జీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలి

- ప్రమాదాల నివారణకు వినూత్న రీతిలో పోలీసులు ప్రచారం



**లక్క వరపు కోట, జనవరి 17, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదాల నివారణకు లక్క వరపు కోట పోలీసులు వినూత్న రీతిలో ప్రచారం చేస్తున్నారు. శనివారం సాయంత్రం ఎల్ కోట హాస్టల్ జంక్షన్ వద్ద విశాఖపట్నం అరకు ప్రధాన రహదారిపై ప్లకార్డులు పట్టుకొని వాహనచోదకులకు సూచనలు, సలహాలు అందించారు ఎస్ కోట రూరల్ సీఐ అలాగే ఎల్ అప్పలనాయుడు ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పాడాల్ ఆదేశాలు అనుసరించి ఎచ్ సి పాపారావు సిబ్బంది ప్రత్యేకంగా ప్లకార్డులు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా సంక్రాంతి సందర్భంగా గ్రామాలకు వచ్చి తిరిగి వెళ్లేటప్పుడు ప్రమాదాలు నివారించడానికి ఈ విధంగా చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ఎక్కువుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని సూచించారు.

## తిలారు రైల్వే స్టేషన్‌లో బ్రహ్మపురం హాల్ట్



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 17, మేజర్‌న్యూస్:** బ్రహ్మపురం–విశాఖపట్నం–బ్రహ్మపురం ఎక్స్‌ప్రెస్ ట్రైన్ నంబర్ 18525,18526 తిలారు రైల్వే స్టేషన్‌లో ప్రయోగాత్మకంగా నిలుపబడుతుంది. ఈ స్టాప్‌ను ప్రారంభించడం ద్వారా తిలారు పరిసర ప్రాంతాల ప్రయాణికులు విశాఖపట్నం, బ్రహ్మపురం ఇతర గమ్యస్థానాలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాన్ని పొందుతారని రైల్వే అధికారులు ప్రకటించారు. ఇచ్ఛాపురంలో ప్రయోగాత్మక స్టాప్ అవుతుంది. ట్రైన్ నంబర్ 12844 అహ్మదాబాద్ – పూరి ఎస్ ఎఫ్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 17 నుండి ఇచ్ఛాపురంలో 03:58 గంటలకు ఆగి 04:00 గంటలకు బయలుదేరుతుంది. ట్రైన్ నంబర్ 12843 పూరి–అహ్మదాబాద్ ఎస్ ఎఫ్ ఎక్స్‌ప్రెస్ 17 నుండి ఇచ్ఛాపురంలో 20:59 గంటలకు ఆగి, 21:01 గంటలకు బయలుదేరుతుంది. బారువలో ప్రయోగాత్మక స్టాపు ట్రైన్ నంబర్ 22819 భువనేశ్వర్ న్యూ విశాఖపట్నం ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ జనవరి 18 నుండి బారువలో 10:50 గంటలకు ఆగి 10:51 గంటలకు బయలుదేరుతుంది. ట్రైన్ నంబర్ 22820 విశాఖ పట్నం టూ భువనేశ్వర్ న్యూ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 18 నుండి బారువలో 20:08 గంటలకు ఆగి 20:09 గంటలకు బయలుదేరుతుంది.

## రూ 3,250 కోట్లకు పైగా విలువైన బహుళ రైల్ రోడ్డు మౌలిక సదుపాయాల ప్రాజెక్టు

**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 17, మేజర్‌న్యూస్:** ప్రధాని నరేంద్ర మోదీ పశ్చిమ బెంగాల్‌లోని మాల్డా నుండి రూ 3,250 కోట్లకు పైగా విలువైన బహుళ రైల్ రోడ్డు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించి పునాది రాయి వేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా, భారతదేశపు మొట్టమొదటి వందే భారత్ స్లీపర్ రైలును హౌరా–గువహాటి మార్గంలో ప్రారంభించారు. వందే భారత్ స్లీపర్ రైలులో 16 కోచ్‌లు ఉన్నాయి, వీటిలో 11 త్రి–టైర్ ఏ సి కోచ్‌లు, 4 టైర్ ఏసీ కోచ్‌లు మరియు 1 ఫర్ట్ క్లాస్ ఏసీ కోచ్ ఉన్నాయి. ఈ రైలు 823 మంది ప్రయాణికులను కలిగి ఉంటుంది. హౌరా నుండి గువహాటి వరకు ప్రయాణానికి సుమారు 14 గంటల సమయం పడుతుంది, ఇది ప్రస్తుతం ఉన్న 18 గంటల ప్రయాణ సమయం కంటే 2.5 గంటలు తక్కువ ఈ రైలులో సీసీటీవీ, షవర్ ఏరియాలు, స్మార్ట్ ఆటోమేటిక్ డోర్లు, పెట్‌లకు పేన్ ఫ్యాకిలిటీ, ఎమర్జెన్సీ కాంటాక్ట్ బటన్ మరియు చార్జింగ్ ఆప్షన్స్ వంటి అనేక ఆధునిక సౌకర్యాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో, ప్రధాని మోదీ నాలుగు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా ప్రారంభించారు, ఇవి ఉత్తర బెంగాల్‌ను దక్షిణ మరియు పశ్చిమ భారతదేశంతో మెరుగ్గా కలుపుతాయి.

## గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత



**ఆరిలోవ, జనవరి 17, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు పరిధిలోగల ఎర్ని దుర్గా నగర్, రామాలయం వద్ద ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విజేతలకు డి. ఏ. ఎన్ ఆనంద్ అలియాస్ బిల్డర్ బుజ్జి రేవతి దంపతుల ఆర్థిక సహాయంతో విజేతలకు, పోటీ లలో పాల్గొన్న వారికి బహుమతులు వారి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం బుజ్జి దంపతులను గ్రామ అధ్యక్షులు పి.ఐ బాలరాజు కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 13వార్డు కార్పొరేటర్ కెల్లా సునీతా సత్యనారాయణ పాల్గొని పేద ప్రజలకు బియ్యం పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు వినోద కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పి ఐ బాలరాజు ప్రధానకార్యదర్శి చిమ్మితి కిరణ్, వైస్ ప్రెసిడెంట్ ఒశెట్టి గురుమూర్తి కార్యదర్శులు పి. మహేష్ గుర్తుర్తి శివప్రసాద్ క్యాషియర్ వేగి ఆదినారాయణ, బండి జ్యోతి ఆర్గనైజర్ చింతలపూడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# విశ్వ శాంతి స్థాపనకు బ్రహ్మా బాబా మహాయజ్ఞం

- దేదీప్యమానముగా 57 వ పుణ్య స్మృతి దివస్
- బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ




**జగదాంబ, జనవరి 17, మేజర్‌న్యూస్:** విశ్వశాంతి స్థాపన కోసం రాజస్థాన్ ఆరావలి పర్వతాలపై ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నెలకొల్పిన ఘనత పితాశ్రీ బ్రహ్మ బాబా దేననిహిందుస్థాన్ షిప్ యార్డ్ పూర్వపు సీఎండి హేమంత్ కత్రి కొని గాడారు . శనివారం బ్రహ్మ బాబా 57వ పుణ్య స్మృతి దివస్ కార్యక్రమం డాబాగార్డెన్స్‌విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లోప్రజాపిత బ్రహ్మ కుమరీస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంకు హిందుస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ పూర్వపు సీఎం డి.. ఫార్మర్ ఇండియన్ నేవల్ ఆఫీసర్ కమాండో హేమంత్ కత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలుత అతిథులు చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరము చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరింప చేశాయి. ఈశ్వరీయ ప్రజాపిత బ్రహ్మ కుమారీష్ బ్రహ్మకుమారి సోదరి బి.కె రామేశ్వరి మాట్లాడుతూ 1969 జనవరి 18న బ్రహ్మ బాబా తన సంపూర్ణ స్థితికి చేరుకొని అవ్యక్తం అయ్యారని నాటినుంచి పితాశ్రీ బ్రహ్మ బాబా అడుగుజాడల్లో నడుస్తూ బ్రహ్మకుమారి ...కుమారులందరూ పవిత్ర జీవితాలను పరమేశ్వరునికి సర్వస్వము సమర్పించి మానవత్వ సేవలను చేయుచు సంస్కార పర్వతం చేస్తూ సత్య నీతివంతులై పరోపకారులై విశ్వ కల్యాణంలో భాగస్వాములుగా నిలిచారన్నారు. అనంతరం ముఖ్య అతిథి హేమంత్ కత్రి మాట్లాడుతూ బ్రహ్మ బాబా యొక్క చరిత్రను తెలుసుకున్న వారే పవిత్రమైన బ్రహ్మవిద్యను అభ్యసించగలుగుతారన్నారు. కలియుగ మానవులు పవిత్ర దివ్య గుణాలు కలిగి ఉండే దేవాత్ములుగా పరివర్తన అయ్యే లక్ష్యసాధనలోలక్షలాది మంది ఈ సన్మార్గమును అనుసరిస్తున్నారన్నారు.. జీవితాన్ని పరివర్తన చేసే ప్రజాపిత బ్రహ్మ బాబా అద్భుత జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ చదివి తెలుసుకొని భగవంతుని భగవంతుడైన పరమాత్మ తండ్రిని గుర్తించి దుర్గుణాలను వదిలి సత్ప్రవర్తన పరులై సన్మార్గంలో నడుస్తూ ఒక నూతన ప్రపంచ నిర్మాణం అప్పుడే చేయగలుగుతారన్నారు. అనంతరం పలువురుని బ్రహ్మకుమారిష్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించుకున్నారు. కార్యక్రమం లో బ్రహ్మకుమారిస్ ప్రతినిధులు సోమేశ్వరీ రత్నకుమారి.. స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ నిర్వహకులు.. సీనియర్ పాత్రికేయులు ఆర్ నాగరాజు పట్నాయక్ తదితరులు బ్రహ్మ బాబా పై ప్రసంగించారు.



# ఘనం గా ఐఐఎం లో వ్యవస్థాపక దినోత్సవం




**విశాఖఎడ్యుకేషన్, జనవరి 17, మేజర్‌న్యూస్:** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ లో శనివారం 12వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంది, ఇది వ్యవస్థాపక నాయకత్వం, విద్యా నైపుణ్యం జాతి నిర్మాణాన్ని పెంపొందించే దాని ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందిని, ముఖ్య అతిథిగా భారత ప్రభుత్వ కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి సుమితా దావ్రా, ఐఏఎస్ రిటైర్డ్ ఏపీ 1991హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐఐఎం విశాఖపట్నం డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం. చంద్రశేఖర్ ప్రసంగిస్తూ, గత దశాబ్దంలో ఇన్స్టిట్యూట్ సాధించిన అద్భుతమైన పురోగతిని ప్రముఖంగా ప్రస్తావించారు. పది సంవత్సరాలకు పైగా, సిద్ధాంతాన్ని ఆచరణతో సజావుగా మిళితం చేసే అధిక–నాణ్యత నిర్వహణ విద్యను అందించడంలో ఐఐఎం విశాఖపట్నం బలమైన ఖ్యాతిని సంపాదించిందని ఆయన పేర్కొన్నారు. ప్రొఫెషనల్ మేనేజర్లు, వ్యవస్థాపకులు మరియు అభివృద్ధి చెందుతున్న సంస్థల నిర్వాహకులుగా ప్రైవేట్, ప్రభుత్వ మరియు సామాజిక రంగాలకు అర్థవంతంగా దోహదపడే భవిష్యత్ నాయకులకు ఈ సంస్థ ఒక పెంపకం వేదికగా ఉద్భవించింది. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నిరంతర మద్దతు మరియు మార్గదర్శకత్వం కోసం ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నత విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా గతంలో పనిచేసిన సుమితా దావ్రా తన వ్యవస్థాపక దినోత్సవ ప్రసంగంలో, ఐఐఎం విశాఖపట్నంకు తిరిగి రావడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. 2016లో ఐఐఎంబి సహకారంతో నిర్వహించిన నాయకత్వ సదస్సు కోసం ఆమె సందర్శించినప్పుడు ఇన్‌స్టిట్యూట్‌తో తనకున్న అనుబంధాన్ని ఆమె గుర్తుచేసుకున్నారు మరియు అప్పటి నుండి ఇన్‌స్టిట్యూట్ సాధించిన అద్భుతమైన వృద్ధిని ప్రశంసించారు. భారతదేశం జనాభా ప్రయోజనం నుండి జనాభా ప్రయోజనం వైపు మారడం గురించి మాట్లాడుతూ, దేశం ప్రస్తుతం అరుదైన “గోల్డిలాక్స్ పీరియడును చూస్తోందని ఆమె నొక్కి చెప్పారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నిరంతర అభ్యాసం, అన్‌లెర్నింగ్ మరియు రీలెర్నింగ్ అవసరంతో పాటు నైపుణ్యం, రీస్కిల్లింగ్ మరియు అప్‌స్కిల్లింగ్ యొక్క ప్రాముఖ్యతను ఆమె నొక్కి చెప్పారు. తన గొప్ప పరిపాలనా అనుభవం నుండి, ఆమె ప్రగతి (ప్రో–యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్‌లీ ఇంప్లిమెంటేషన్) మరియు పిఎం గతి శక్తి వంటి చొరవలను ప్రభావవంతమైన పాలన మరియు అమలు యొక్క కేస్ స్టడీలుగా ఉదహరించారు. విశ్లేషణాత్మక మరియు విమర్శనాత్మక ఆలోచన, సాంకేతిక అక్షరాస్యత, నాయకత్వం, వశ్యత, చురుకుదనం మరియు సృజనాత్మక సమస్య పరిష్కారం యొక్క కీలకమైన ప్రాముఖ్యతను ఆమె హైలైట్ చేశారు. భారతదేశంలో గిగ్ ఎకానమీ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ల వృద్ధికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఎలా గణనీయమైన ప్రయోజనంగా ఉపయోగించుకోవచ్చో శ్రీమతి సుమితా దావ్రా కూడా మాట్లాడారు మరియు దాని విజయాలకు ఐఐఎం విశాఖపట్నంను అభినందించారు. ఐఐఏమ్ విశాఖపట్నం ప్రయాణం జనవరి 17, 2015న ప్రారంభమైంది, అప్పటి కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రి స్మృతి ఇరానీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అప్పటి కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి, ఆ తర్వాత భారత ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, అప్పటి కేంద్ర పౌర విమానయాన మంత్రి, ప్రస్తుత గోవా గవర్నర్ పి. అశోక్ గజపతి రాజు, అనేక మంది గౌరవ మంత్రులు, గౌరవనీయుల సమక్షంలో శంకుస్థాపన చేశారు. పార్లమెంటు సభ్యులు, మరియు ఇతర ప్రముఖ ప్రజా ప్రతినిధులు. ఆనందపురం మండలం, గంభీరం గ్రామంలో ఉన్న 241 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ సంస్థ యొక్క అద్భుతమైన క్యాంపస్‌ను గౌరవనీయులైన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2024 ఫిబ్రవరి 20న వర్చువల్‌గా ప్రారంభించారు. ఐఐఏమ్ విశాఖపట్నం దాని క్యాంపస్, ఆన్‌లైన్ మరియు హైబ్రిడ్ ప్రోగ్రామ్‌ల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఏటా 15 వేల మందికి పైగా అభ్యాసకుల అభ్యాస ఆకాంక్షలను తీరుస్తుంది. ఈ సంస్థ తన ప్రధాన ఎంబీఏ ప్రోగ్రామ్‌తో కొత్త శిఖరాలను అధిరోహించడం కొనసాగిస్తోంది, దీనికి బలమైన మరియు విభిన్నమైన అధ్యాపక స్థావరం పరిశోధన, ఆవిష్కరణ మరియు నాయకత్వ అభివృద్ధిపై పదునైన దృష్టి ఉంది. భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇంక్యుబేటర్లలో ఒకటైన ఐఐ ఎంవీఐ నిర్వహిస్తుంది, దాదాపు 200 స్టార్టప్‌లను పెంచుతోంది, వీటిలో 77శాతం మహిళా వ్యవస్థాపకులచే నాయకత్వం వహించబడుతున్నాయి. కార్యనిర్వాహక విద్యకు ప్రాధాన్యతనిచ్చే గమ్యస్థానంగా, ఇన్‌స్టిట్యూట్ భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలు, ప్రధాన కేంద్ర ప్రభుత్వ సంస్థలు, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, కెపాసిటీ బిల్డింగ్ కమిషన్, ప్రపంచ బ్యాంకు మరియు ప్రముఖ ప్రైవేట్ మరియు లాభాపేక్షలేని సంస్థలతో సహా ప్రముఖ వాటాదారులతో సహకరిస్తుంది. ఈ వేడుకల్లో భాగంగా, సుమితా దావ్రా అత్యుత్తమ విద్యా పనితీరును గుర్తించి ఎనిమిది మంది ఉన్నత ప్రతిభ కనబరిచిన పీజీపీ విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. క్రీడలు మరియు ఇతర విజయాలలో రాణించినందుకు విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బందికి అవార్డులను కూడా అందజేశారు. ప్రొఫెసర్ ఎం. చంద్రశేఖర్ దార్శనిక మార్గదర్శకత్వంలో భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నాయకులను రూపొందించడంలో కొనసాగుతూ, ఐఐఎం విశాఖపట్నం శ్రేష్ఠత, ఆవిష్కరణ మరియు నాయకత్వ సంస్కృతిని పెంపొందించడానికి తన నిబద్ధతలో స్థిరంగా ఉంది.

# పోర్ట్, రైల్వే, విమానాశ్రయ నిర్మాణం ద్వారా సిక్కోలు అభివృద్ధి

: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు – తిలారు రైల్వే స్టేషన్లో బ్రహ్మపూర్ విశాఖ హాల్టును జెండా ఊపి ప్రారంభించిన రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు – మరిన్ని సర్వీసులు తీసుకువస్తాం.. కొత్త హాల్టులు కేటాయిస్తాం : హామీ ఇచ్చిన రామ్మోహన్ నాయుడు – హరిశ్చంద్రపురం స్టేషన్ ను అభివృద్ధికి రైల్వే అధికారులకు సూచనలు చేశాం – ఇతర ప్రాంతాల నుండి శ్రీకాకుళంకు వలస వచ్చే విధంగా అభివృద్ధి చేస్తాం






**శ్రీకాకుళం, జనవరి 17, మేజర్‌న్యూస్:** కనెక్టివిటిను పెంచడం ద్వారానే శ్రీకాకుళం మరింతగా అభివృద్ధి చెందుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం నాడు శ్రీకాకుళం జిల్లాలోని తిలారు రైల్వే స్టేషన్లో బ్రహ్మపూర్ విశాఖ బ్రహ్మపూర్ (18525/18526) ఎక్స్ప్రెస్ నూతన హాల్టును మంత్రి అచ్చెన్నాయుడు, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, రైల్వే అధికారులతో కలసి రామ్మోహన్ నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో అతిధులతో కలసి రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలో రైల్వే విషయంలో అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న రామ్మోహన్ నాయుడును మంత్రి అచ్చెన్నాయుడు అభినందించారు. ఇదే సందర్భంలో భవిష్యత్ అవసరాలను తీర్చే దిశగా నూతన ప్రాజెక్టులను తీసుకురావాలని కోరారు. రైల్వేలు ఎంతగా అభివృద్ధి చెందుతున్న అండర్ పాసేజ్ ల విషయంలో స్థానిక ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వర్షాలు వస్తున్న సమయంలో ఈ ఇబ్బందులు రెట్టింపు స్థాయిలో ఉంటున్నాయని అన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా రైల్వే అధికారులు చొరవ చూపాలని కోరారు. శ్రీకాకుళం లో రైల్వే అభివృద్ధి కోసం ఆనాడు ఎర్రంనాయుడు గారు విశేష కృషి చేసారని, అనేక నూతన సర్వీసుల ప్రారంభం, హాల్టుల కేటాయింపు జరిగాయని గుర్తు చేశారు. అదే పంథాను కొనసాగిస్తున్న రామ్మోహన్ నాయుడు.. ఇప్పటికే అనేక నూతన సర్వీసులను, హాల్టులను ఇటీవల కాలంలో ఏర్పాటు చేయించారని అన్నారు. కోటబొమ్మాలి, హరిశ్చంద్రపురం, తిలారు రైల్వే స్టేషన్లను అభివృద్ధి చెయ్యాల్సిన ఆవశ్యకతను వివరించారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న హరిశ్చంద్రపురం రైల్వే స్టేషన్లో సమీప భవిష్యత్ లో రెండు మూడైనా సర్వీసులు ఆగేల చొరవ చూపాలని రామ్మోహన్ నాయుడును కోరారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ తిలారులో పరిసర ప్రాంత ప్రజలకు మరింత సౌకర్యవంతం అయ్యేలా మరో సర్వీసును ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో రైల్వే అంటేనే మొదట గుర్తుకు వచ్చే పేరు కింజరాపు ఎర్రంనాయుడు అని అన్నారు. దూసి మొదలుకొని, ఇచ్చాపురం వరకూ ప్రతీ స్టేషన్ లో అయన అభివృద్ధి మార్క్ స్పష్టంగా కనిపిస్తుందని, పట్టుబట్టి అభివృద్ధి చేశారని అన్నారు. అయన ఆశయ సాధనకు తాను కృషి చేస్తున్నానని స్పష్టం చేశారు. తిలారు లో ఇప్పటికే నూతన భవనం, ప్లాట్ ఫాం హైట్, ఇతర మౌలిక వసతుల ఏర్పాటు, నూతన హాల్టుల కేటాయింపు.. ఇలా వరుసపెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. తిలారు రైల్వే స్టేషన్ ను మరింత అందంగా తయారు చేస్తామని, అప్రోచ్ రోడ్, అదనపు షాపులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తిలారుతో పాటు హరిశ్చంద్రపురం స్టేషన్ ను అభివృద్ధి చెయ్యాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఇప్పటికే రైల్వే అధికారులకు ఈ స్టేషన్ పరిస్థితులు వివరించామని, ఉత్తరాంధ్ర లోనే జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఏకైక రైల్వే స్టేషన్ హరిశ్చంద్రపురంను అభివృద్ధి చేస్తే.. పరిసర ప్రాంతాలన్నీ కూడా అభివృద్ధి చెందుతాయనడంలో అతిశయోక్తి లేదని అన్నారు. ఇప్పటికే స్టేషన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులను కేటాయింపు చేశామని, కొత్త హాల్టుల మంజూరు కోసం కూడా ప్రయత్నాలు ముమ్మరం చేసినట్టు గుర్తు చేశారు. అండర్ పాస్ ల సమస్య దేశ వ్యాప్తంగా ఒకే విధంగా ఉందని, రైల్వే మంత్రిత్వ శాఖ దృష్టిలో సమస్య ఉందని రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. ఆశపడి వేసుకున్న అండర్ పాసులు.. వర్షాకాలంలో స్థానిక ప్రజలకు ఇబ్బందులను రెట్టింపు చేస్తున్న విషయాన్ని పదే పదే పార్లమెంట్ లో గుర్తు చేసినట్టు స్పష్ట చేశారు. త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. కోటబొమ్మాలి రైల్వే స్టేషన్ లో ప్రశాంతి ఎక్స్ప్రెస్ ను కూడా హాల్టును మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో ఎక్కువ అదనపు స్టాపులను మంజూరు చేసిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శ్రీకాకుళం అభివృధికి, తాను, బాబాయ్ అచ్చెన్నాయుడు కట్టుబడి ఉన్నామని తెలిపిన రామ్మోహన్ నాయుడు అనేక కీలక ప్రాజెక్టులు సమీప భవిష్యత్ లో అందుబాటులోకి రానున్నాయని అన్నారు. మూలపేట పోర్టు ద్వారా సిక్కోలు అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని, తన శాఖ తరపున శ్రీకాకుళం జిల్లాలో ఓ విమానాశ్రయం నిర్మాణం వైపు కూడా ఎగంగా అడుగులు వేస్తున్నామని రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. పోర్టు, హైవే, ఎయిర్ పోర్ట్ ఇవన్నీ మన జిల్లాలో ఏర్పాటు చేసుకుంటే. వలసల ప్రాంతం అన్న పేరును చెరుపుకుని. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల నుండి, దేశంలో వివిధ రాష్ట్రాల నుండి, విదేశాల నుండి సైతం మన జిల్లాకు వలస వచ్చేందుకు ఆమోదయోగ్యంగా సిక్కోలును అభివృద్ధి చేస్తామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల సహకారంతో ఈ లక్ష్యాన్ని సుసాధ్యం చేస్తామని తెలిపారు. బాబు వెంట అచ్చెన్న.. మోదీ బాటలో నేను. అభివృద్ధి వైపు వేగంగా అడుగులు వేస్తున్న శ్రీకాకుళం కోసం అహర్నిశలు తాను, బాబాయ్ అచ్చెన్నాయుడులు కృషి చేస్తున్నామని రామ్మోహన్ నాయుడు అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రిగా. చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో కీలక వ్యక్తిగా.. రాష్ట్రంలో సుపరిపాలన ప్రజలకు అందే వ్యక్తుల్లో కీలకంగా వ్యవహరిస్తున్న వ్యక్తి కింజరాపు అచ్చెన్నాయుడు అని రామ్మోహన్ నాయుడు కితాబిచ్చారు. గతంలో ఎప్పుడూ లేదని, ధాన్యం కొనుగోళ్ళు జరిగిన నాలుగు గంటల్లో చెల్లింపు జరగడం. ఆ అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన అచ్చెన్నాయుడుకు, అయన పనితీరుకు అందరూ అభినందనలు తెలిపాలని అన్నారు. యువత అంటే.. ప్రధాని మోదీకి అమితమైన అభిమానం అని.. ఆ కారణం చేతనే కేంద్ర మంత్రిగా నాకు అవకాశం దక్కిందని గుర్తు చేశారు. కేంద్రంలో అతి చిన్న వయస్సులో మంత్రి వర్గంలో చేరే అవకాశం శ్రీకాకుళం ప్రజల సహకారంతో నాకు దక్కిందని.. మోదీ సహకారంతో దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకువెళు న్నామని స్పష్టం చేశారు. తిలారు రైల్వే స్టేషన్ లో నూతన హాల్టు ప్రారంభోత్సవంలో కూటమి శ్రేణులతో కలసి కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం స్టేషన్ అభివృద్ధికి సంబంధించి స్థానికుల నుండి వినతులను స్వీకరించారు. స్టేషన్ పరిసరాలను రైల్వే అధికారులతో కలసి పరిశీలించి అభివృద్ధికి పలు సూచనలు చేశారు.




## దళిత యువకుడి హత్యపై వైఎస్ఆర్సిపి ఆగ్రహం

– శ్రీకాకుళంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన

– ప్రభుత్వ వైఖరిని ఎండగట్టిన ధర్మాన కృష్ణదాస్



**శ్రీకాకుళం/ నరసన్నపేట, జనవరి 17, మేజర్‌న్యూస్:** పల్నాడు జిల్లా పిన్నెల్లిలో దళిత యువకుడు మండా సాల్మన్‌ను పాశవికంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ శనివారం నగరంలోని అంబేడ్కర్ జంక్షన్ వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వ హయాంలో దళితులకు రక్షణ కరువైందని మండిపడ్డారు. సాల్మన్ హత్య అత్యంత దారుణమని, రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని విమర్శించారు. బాధితుడి కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు దళితులపై జరుగుతున్న దాడులపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మాన రామ్ మనోహర్ నాయుడు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ముంజేటి కృష్ణమూర్తి, అందవరపు సూరిబాబు, గేదెల పురుషోత్తం తదితరులు పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. దళితుల హక్కులను కాలరాస్తున్నారని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమైందని వారు ఆరోపించారు.

## శ్రావణి ఫ్యాషన్స్‌లో భారీ అగ్ని ప్రమాదం




**కొత్తూరు, జనవరి 17, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండల కేంద్రం బత్తిలి రోడ్ లో గల శ్రావణి ఫ్యాషన్స్ లో శనివారం జరిగిన భారీ అగ్ని ప్రమాదం లో తీవ్ర నష్టం వాటిల్లింది. ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన బట్టలు షాపు లో అగ్ని ప్రమాదం జరిగినట్లు చెబుతున్నారు. ఆస్తి నష్టం సుమారు ఐదు లక్షల వరకు ఉంటుందని అంచనా. ప్రమాద వార్త తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకొని మంటలను అదుపులోనికి తీసుకొని వచ్చారు. మండలం లో ఫోనుటూరు గ్రామానికి చెందిన పతివాడ భీమరాజు వ్యాపారం నిమిత్తం కొత్తూరు వచ్చి బట్టలు షాపు పెట్టిన కొద్దిరోజుల కే ఈ ప్రమాదం చోటు చేసుకోవడం కుటుంబస్తులు గగ్గోలు పెడుతున్నారు.




## ఆధ్యాత్మికవేత్త రామ్మోహనరావు మాస్టారుకు పౌర సన్మానం



**గరుగుబిల్లి, జనవరి 17, మేజర్‌న్యూస్:** సంక్రాంతి సంబరాలలో భాగముగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహన రావు మాస్టారును తుమరాడ గ్రామ స్తులు పౌర సన్మానం చేశారు.అదే విధంగా విశ్రాంత ఉపాధ్యాయులు పక్కి శివ ప్రసాదరావును ఘనంగా సన్మానించారు.సంక్రాంతి సంబరాల లో భాగంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో భాగంగా పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు.అనం తరం తుమరాడ గ్రామస్తులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు తోపాటు విశ్రాంత ఉపా ధ్యాయులు పక్కి శివప్రసాదరావు మాస్టారును శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సమావేశంలో సన్మాన గ్రహీత ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు మాట్లాడుతూ పేదలకు బట్టలు పంపిణీ చేయడం వల్ల ఎంతో సంతృప్తి ఉంటుందని పేర్కొన్నారు.

### తోటపల్లి శ్రీకోదండరామస్వామి ఆలయంకు

## విరాళం అందజేత

- ప్రవీణ్ కుమార్, రమ్యశ్రీ దంపతులు 50 వేలు అందజేత
- జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు

**గరుగుబిల్లి, జనవరి 17, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తోటపల్లి శ్రీకోదండ రామస్వామి ఆలయ అభివృద్ధి నిమిత్తం విశాఖ పట్నంకు చెందిన తెంటు ప్రవీణ్ కుమార్, రమ్యశ్రీ దంపతులు శనివారం 50 వేల రూపాయలు విరాళమును అందజేశారు. తోటపల్లి శ్రీకోదండ రామస్వామి ఆలయ ప్రాంగణంలోని గోడ నిర్మాణంతో పాటు ఆలయ ముఖద్వారంకు తాత్కాలిక డోర్లు ఏర్పాటు నిమిత్తం యాబై వేల రూపాయలు విరాళంను ప్రవీణ్ కుమార్,రమ్యశ్రీ దంపతులు ఆలయ ప్రధాన అర్చకులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్య క్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## మండల స్థాయిలోనే ప్రజా సమస్యలకు పరిష్కారం

- మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు
- జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి స్పష్టీకరణ



**పార్వతీపురం, జనవరి 17, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక వినతుల స్వీకరణను మరింత వేగవంతం చేసేందుకు ఇకపై మండల స్థాయిలోనే ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు షెడ్యూల్ ను శనివారం ఆయన ఒక ప్రకటన ద్వారా వివరించారు. ఈ నెల 19 నుంచి 30వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాలను స్వయంగా సందర్శించి ప్రజల నుంచి వినతులను స్వీకరించి, పరిష్కరించ నున్నట్లు చెప్పారు. జనవరి 19వ తేదీ సోమవారం పార్వతీపురం మునిసిపల్ కార్యాలయంలో వినతులు స్వీకరిస్తామని తెలిపారు. 20న పాలకొండ, 21న ఉదయం మక్కువ, మధ్యాహ్నం పాచిపెంట మండల కేంద్రాలను పర్యటించి ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారు. 22న ఉదయం జి.ఎల్.పురం, మధ్యాహ్నం కురుపాం, 23న ఉదయం భామిని, మధ్యాహ్నం సీతంపేటలో ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ?24న ఉదయం సాలూరు, మధ్యాహ్నం బలిజిపేట, 28న ఉదయం కొమరాడ, మధ్యాహ్నం గరుగుబిల్లిలో వినతుల స్వీకరణ జరుగుతుందని చెప్పారు. 29న ఉదయం జీయ్యమ్మవలస, మధ్యాహ్నం వీరఘట్టం మరియు 30న సీతానగరంలో ఈ వేదికను నిర్వహించబడ నున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. మండల స్థాయిలోనే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. నిర్ణీత సమయాల్లో ప్రజలు తమ వినతులతో హాజరుకావాలని ఆయన సూచించారు.

## టీడీపీ ప్రభుత్వం హత్యా రాజకీయాలను వైసిపి తీవ్రంగా ఖండిస్తుంది

- మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు



**పార్వతీపురం, జనవరి 17, మేజర్‌న్యూస్:** పల్నాడు జిల్లా టీడీపీ నాయకులు చేతిలో హత్యకు గురైన దళిత వైసిపి నాయకుడి సల్మాన్ హత్యను తీవ్రంగఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు.పార్వతీపురం: పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామానికి చెందిన వైయఅబశ్రీశ్రీస్ఆర్‌సీపీ దళిత కార్యకర్త మందా సాల్మన్ హత్యను మాజీ ఎమ్మెల్యే, పార్వతీపురం నియోజకవర్గం వైయఅబశ్రీశ్రీస్ఆర్‌సీపీ సమన్వయకర్త అలజంగి జోగారావు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, చట్టబద్ధ పాలన పూర్తిగా కూలిపోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ కార్యారాజకీయాలకు నిరసనగా వైసిపి అధినాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఇందిరా కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులు సమక్షంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొని పల్నాడు జిల్లా దళిత నాయకుడు హత్యను తీవ్రంగా ఖండిస్తూ భారీ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైయఅబశ్రీశ్రీస్ఆర్‌సీపీకి చెందిన దళిత కార్యకర్తను అన్యాయంగా టీడీపీ నాయకులు పొట్టనపెట్టుకున్నారని పేర్కొంటూ, అధికార పార్టీ గూండాల అరాచకాలకు ఈ హత్య నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రంలో వైయఅబశ్రీశ్రీస్ఆర్‌సీపీ కార్యకర్తలు, నాయకులపై దాడులు నిత్యకృత్యంగా మారాయని, ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కయ్యారని మండిపడ్డారు. రాష్ట్రంలో వ్యక్తుల భద్రతకు ఎలాంటి భరోసా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారిని కక్ష రాజకీయాలకు బలిచేస్తున్నారని పేర్కొన్న జోగారావు ఈ ఘటనకు బాధ్యులైన వారిని కచ్చితంగా శిక్షించాలి అని డిమాండ్ చేశారు. ఈ హత్యజరిగి 24 గంటలు సమయం దాటినప్పటికీ ఇంతవరకు బాధ్యులను ఒక్కరినీ అరెస్ట్ చేయకపోవడం చూస్తే ఈ ప్రభుత్వం ఉద్దేశం అర్థం అవుతుంది అని, కావాలనే ఈ కూటమి ప్రభుత్వం హత్యారాజకీయలను ప్రోత్సహిస్తుందని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా టీడీపీ గూండాల చేతిలో హత్యకు గురైన సాల్మన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో వైయఅబశ్రీశ్రీస్ఆర్‌సీపీ పార్టీ సంపూర్ణంగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కుటుంబానికి కూటమి ప్రభుత్వం కోటి రూపాయలు పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు, భవిష్యత్లో వైయఅబశ్రీశ్రీస్ఆర్‌సీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే దోషులపై కఠిన చర్యలు తీసుకుని, వారికి తగిన శిక్ష పడేలా వైయస్ జగన్ చూస్తారని స్పష్టం చేశారు. అలాగే, స్థానిక పోలీసులు అధికార పార్టీ నేతలకు వంతపాడుతూ హత్యకు గురి అయిన వారిపైనే తిరిగి 305 సెక్షన్ కింద తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని ఇది చాలా తీవ్రమైన చర్య అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైయఅబశ్రీశ్రీస్ఆర్‌సీపీ క్యాడర్ ఎవరూ ఆందోళన చెందవద్దని, పార్టీ నుంచి అన్ని విధాలుగా అండగా వైయస్ జగన్ నిలుస్తారని తెలుపుతూ కార్యకర్తలకు భరోసానిచ్చారు.

## సంక్రాంతి ముగ్గులు,నృత్యాల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రధానం

: డాక్టర్ జగన్ మోహన్



**సీతానగరం, జనవరి 17, మేజర్‌న్యూస్:** సంప్రదాయ ముగ్గులు, ఆట పాటలు పండగలో మరింత ఉత్సాహాన్నిస్తాయని,ఇందులో నైపుణ్యం చూపే వారిని గుర్తించాలని రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమం జిల్లా అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. ఈ మేరకు సంక్రాంతి పండుగ సందర్భంగా సంప్రదాయ ముగ్గులు, ఆట పాటల్లో ప్రతిభ కనబర్చిన చిన్నారులు, మహిళలకు బూర్జ గ్రామంలో బహుమతులు ప్రధానం చేశారు. పిల్లలు, మహిళల్లో విద్యతో పాటుగా వారిలో ఉన్న ఇతర నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సాహించాలని తద్వారా వారిలో మానసిక ఉల్లాసానికి,ఆత్మ విశ్వాసం మెరుగుకు దోహద పడుతుందన్నారు. పండుగ శోభ ఉట్టిపడేందుకు వీరి పాత్ర ప్రత్యేకమైనదని పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరమూ ఆనవాయితీగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు.మన ఆచారం, సంస్కృతి, సంప్రదాయాలను బాల్యం నుండే పిల్లలకు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మరియు పెద్దలు అలవాటు చేయాలని, మెరుగైన సమాజ నిర్మాణానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

## గోవింద నామస్మరణతో మార్మోగిన తోటపల్లి

- శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంకు పోటెత్తిన భక్తులు
- దేవస్థానం ఈ ఓ బండ్లమూడి శ్రీనివాస్
- స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు



**గరుగుబిల్లి, జనవరి 17, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం తోటపల్లి గ్రామంలో వేంచేసియున్న స్వయం భు ఉత్తరాంధ్ర తిరుపతిగా పేరు గాంచిన శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం ఆయా ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా స్వామివారికి ఉదయం సుప్రభా తసేవ, అభిషేకములు, తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం భక్తులకు సర్వదర్శనము కు అనుమతించారు.శ్రీవిఘ్నేశ్వర స్వామిని, అభయాం జనేయస్వామి ని, శ్రీసరస్వతి దేవిని దర్శించుకున్న అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వ రస్వామిని దర్శించుకున్నారు.శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేలా భారీ క్యూలైన్లు, త్రాగునీటి సదుపాయంను దేవస్థానం కార్య నిర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టారు. భక్తులకు టి టి డి ఎస్ టి ట్రస్టు ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా స్థానిక ఎస్ ఐ షేక్ ఫకృద్దీన్ ఆధ్వ ర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈకార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు ,శ్రీవారి సేవకులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**లక్కవరపుకోట, జనవరి 17, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎల్కోట జడ్పీ హైస్కూల్ పాఠశాలలో 1996 97 సంవత్సరంలో 10వ తరగతి చదివి న పూర్ విద్యార్థుల పూర్వ కలయిక శనివారం మండలంలోని లియో గ్రాండ్ రిసార్ట్ లో ఘనంగా జరిగింది ఈ పూర్వ విద్యార్థుల కలయికలో పాల్గొనేందుకు ఎక్కడెక్కడో స్థిరపడిన విద్యార్థిని విద్యార్థులు కుటుంబ సమేతంగా తరలివచ్చి తమ చదివిన పాఠశాలను సందర్శించి అక్కడ కొంతసేపు ఫొటోస్ తీసుకుని పాత జ్ఞాపకాలు నెమరు వేసుకొని అనంతరం రిసార్ట్స్ చేరుకొని సమావేశం నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా అప్పటి ఫిజిక్స్ ఉపాధ్యాయులు ప్రస్తుత ఎస్.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి సార్ ను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు తాము పదవ తరగతి 30 ఏళ్ల క్రితం చదివి అనంతరం కళాశాల విద్య ద్వారా తాము పొందిన ఉపాధి ఉద్యోగ అవకాశాలు హై స్కూల్ విద్య కళాశాల విద్యాభ్యాస సమయం లో తాము అనుభవించిన కష్ట సుఖాలు పై తమ అనుభవాలను నెమరు వేసుకున్నారు భవిష్యత్తు లో స్నేహితులు గా ఒకరికొకరు ఎలా సహాయ పడాలి అనే నిర్ణయాలు తీసుకున్నారు ఈ కార్యక్రమం లో వివిధ రంగాలలో ఉద్యోగ వ్యాపారాల లో స్థిర పడిన పూర్వ విద్యార్థులతో పాటు కుటుంబ సభ్యులు కూడా ఈ కార్యక్రమం లో పాల్గొని సందడి చేశారు ఈ కార్యక్రమం అప్పటి స్కూల్ ఎస్ పి ఎల్ బండ గోవింద రావు అలాగే పూర్వ విద్యార్థి ప్రస్తుత వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు సింగ పూర్ సత్యన్నారాయణ ఇతర విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## నిరుపేదలకు సహాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉంది



**గుర్ల, జనవరి 17, మేజర్‌న్యూస్:** నిరుపేదలకు సహాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉందని మన్యపురిపేట గ్రామ సర్పంచ్ బడిగంటి హైమావతి,వెంకటరావు దంపతులు అన్నారు. సంక్రాంతి పురస్కరించుకొని శుక్రవారం నాడు గ్రామంలో ఉన్న150 మంది నిరుపేదలకు చీరలు, కొంత నగదు వితరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు తాము ఎప్పుడు అండగా ఉంటామని ఆపదలో ఉన్నప్పుడు అవకాశం ఉన్న మేరకు వారిని ఆదుకుంటామని అన్నారు.అదేవిధంగా తాము రాజకీయాల్లో ఉన్నప్పటి నుంచి అందరికి అందుబాటులో ఉంటూ అవసరమైన వారికి చేయూత ఇస్తానని తెలిపారు.అందర్నీ ఒకే విధంగా చూడడం వల్ల తమకు ఆధార ప్రజలు ప్రజల నుండి ఆదర, ఆభిమానాలు ఉన్నాయన్నారు.మాకు రాజకీయ ముఖ్యం కాదని పార్టీలకతీతంగా ప్రజలందరికీ సేవ చేయడం జరుగుతుందన్నారు.గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పనలో ముందుంటానన్నారు. ప్రజాసేవే ధ్యేయంగా ప్రజలకు తాము ఏది చేయాలో అది చేసి తీరుతామన్నారు.గ్రామం అభివృద్ధి పథంలో నడిపించేందుకు గ్రామస్తులు యువత తమకు అండగా ఉండాలని వారి సహాయ సహకారాలు తమకు ఎల్లప్పుడు ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాలు పంపిణీ చేసిన సర్పంచ్ దంపతులు



**చీపురుపల్లి, జనవరి 17, మేజర్‌న్యూస్:** మండలంలోని చిన్ననడిపల్లి గ్రామ సర్పంచ్ గడే సత్యవతి, ఆమె భర్త గడే మోహన్ రావు లు తమ సొంత నిధులు వెచ్చించి గ్రామంలోని ప్రజలందరికీ సంక్రాంతి సందర్భంగా నూతన వస్త్రాలు అందజేశారు. ప్రతి ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా గ్రామంలో సుమారు 1200 మందికి శనివారం వారి నివాసం వద్ద వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

## అలుగోలు ప్రీమియర్ లీగ్ క్రికెట్ విజేత సూపర్ కింగ్స్



**నెల్లిమర్ల, జనవరి 17, మేజర్‌న్యూస్:** మండలంలోని అలుగోలు గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన అలుగోలు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీని అలుగోలు సూపర్ కింగ్స్ కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సారిక వైకుంఠం విజేతలకు శనివారం ట్రోఫీ ప్రదానం చేశారు. ఈ ట్రోఫీలో 10 టీములు పాల్గొన్నాయి. సూపర్ కింగ్స్ విన్నర్స్ గా వారియర్స్ రన్నరప్ గా నిలిచాయి. విజేతలను వైస్ ఎంపీపీ సారిక వైకుంఠంతో పాటు, నాయకులు కురిమినేని దివాకర్, ఆల్తి బాబూరావు, ఆల్తి ఆదినారాయణ, కెల్ల నారాయణప్పలనాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా పాత బొబ్బిలి లో సంక్రాంతి ముగ్గులు పోటీలు



**బొబ్బిలి, జనవరి 17, మేజర్‌న్యూస్:** పాత బొబ్బిలిలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు గురువారం గ్రామ పెద్ద మరియు ఒకటో వార్డు కౌన్సిలర్ చోడిగంజి రమేష్ నాయుడు గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండవ వార్డ్ కౌన్సిలర్ కోటి పెద్ద రాములు గారు అలాగే తెలుగుదేశం నాయకులు మింది రామకృష్ణ మాస్టారు పసుపురెడ్డి లక్ష్మణరావు గారు సిరిపురపు వేణు గారు గ్రామంలో ఉన్న అన్ని కులాల పెద్దలు పాల్గొని సంక్రాంతి సంబరాలు ఘనంగా చేయడమైనది. అలాగే ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి మిక్సీ బొత్స యామిని అలజంగి, రెండో బహుమతి కుక్కర్ ఏగోటి శ్రావణి జగన్నాథపురం, మూడో బహుమతి వంట సామాగ్రి చో డిగంజి సూర్య కళ పాత బొబ్బిలి, గెలుచుకున్నారు. అలాగే గ్రామంలో ఉన్న అందరు పెద్దలు చోడి గింజ రమేష్ నాయుడు గారు గత 26 సంవత్సరాల నుంచి సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నందున వారికి గ్రామ పెద్దలందరూ పార్టీలకి అతీతంగా సన్మానం చేయడం జరిగినది.

## అప్పల సూర్యనారాయణ సేవలు మరువలేనివి

### – రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ – అప్పల సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి



**శ్రీకాకుళం, జనవరి 17, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నియోజకవర్గానికి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రాష్ట్రానికి మంత్రిగా, సీనియర్ నేతగా పార్టీకి, ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలకు గుండ అప్పల సూర్య నారాయణచేసిన సేవలు అమూల్యమైనవని రాష్ట్ర సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శ్రీకాకుళం లోని మాజీ మంత్రివర్యులు గుండ అప్పల సూర్యనారాయణ నివాసానికి వెళ్లిన మంత్రి శ్రీనివాస్ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి అప్పల సూర్యనారాయణ మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కష్టసమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని, గుండె నిబ్బరాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నానని అన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గానికి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా, సీనియర్ నేతగా పార్టీకి, ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలకు గుండ అప్పల సూర్య నారాయణ గారు చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి, నిరంతరం ప్రజల కోసం శ్రమించిన ఒక గొప్ప నాయకుడు గుండ అప్పల సూర్యనారాయణను కోల్పోవటం తీరని లోటని అన్నారు. ఆయన చేసిన సేవలను ఈరోజు ప్రాంత ప్రజలు ఎప్పటికి మర్చిపోరని తెలిపారు. ఈయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసానిచ్చారు.

## వెంపడంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

### – రక్తి కట్టించిన పౌరాణిక నాటకాలు



**పూసపాటిరేగ, జనవరి 16, మేజర్‌న్యూస్:** మండలంలోని వెంపడం పంచాయతీలో సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా సాగాయి. పంచాయితీలో హరిహర నారాయణ కీర్తనలతోపాటు రంగవల్లుల పోటీలు అత్యంత ఉత్సాహంగా సాగాయి. వీటితోపాటు గత కొన్నేళ్లుగా వస్తున్న పౌరాణిక నాటకాలను తాజాగా జరిగిన సంక్రాంతి సంబరాల్లో కూడా పంచరత్నాల పేరుతో శ్రీరామాంజనేయ యుద్ధం తో పాటు హరిచంద్ర వంటి పౌరాణిక సన్నివేశాలు చూపరులను రక్తి కట్టించాయి. రంగవల్లుల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు పంచాయతీ వార్డు సభ్యులతో కలిసి సర్పంచ్ పిన్నింటి కుమార్ బహుమతులను ప్రధానం చేశారు. అదేవిధంగా ఉత్తరాంధ్రకు చెందిన పౌరాణిక నాటకానికి విచ్చేసిన కథానాయకులకు, ఇతర సన్నివేశాలను నిర్వహించిన వారికి పంచాయతీ వార్డు సభ్యులు, పెద్దలతో కలిసి సర్పంచ్ పిన్నింటి కుమార్ ఘనంగా సత్కరించారు.

# భక్తులకు ప్రసాదం పంపిణీ

సరుబుజ్జిలి, జనవరి 17, మేజర్ న్యూస్: సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో ముక్కనుమ సందర్భంగా శనివారం నిర్వహించిన జాతరలో అయ్యప్ప స్వామి ఆలయం వద్ద కమిటీ సభ్యులు భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ప్రతి ఏడాది జాతరలో ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది కూడా చేపట్టారు. ముందుగా అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తుల దర్శనార్థం ఆలయం ప్రాంగణంలో ఉంచారు. అనంతరం జాతరలో వందలాది మంది భక్తుల పాల్గొనడంతో ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తుల పాల్గొని స్వీకరించారు. కార్యక్రమంలో వేద పండితులు ఆరవెల్లి భాస్కర్ శర్మ, ఆలయ అర్చకులు మురపాక రాంబాబు శర్మ, కమిటీ సభ్యులు మొదలవలస మల్లి మాస్టర్, బిర్లంగి శివన, సిపాన నాగం, దుంపల గోపి, కిల్లి రాజారావు, సీపాన రమణ తదితరులు పాల్గొన్నారు.

## 4రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలి

– ప్రమాదాల నివారణకు వినూత్న రీతిలో పోలీసులు ప్రచారం – బొబ్బిలి రూరల్ సీఐ నారాయణరావు



రామభద్రపురం, జనవరి 17, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదాల నివారణకు రామభద్రపురం పోలీసులు వినూత్న రీతిలో ప్రచారం చేస్తున్నారు. శనివారం సాయంత్రం జాతీయ రహదారిపై ప్లకార్డులు పట్టుకొని వాహనచోదకులకు సూచనలు, సలహాలు అందిస్తున్నారు. బొబ్బిలి రూరల్ సీఐ కే.నారాయణరావు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ప్లకార్డులు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా సంక్రాంతి సందర్భంగా గ్రామాలకు వచ్చి తిరిగి వెళ్లేటప్పుడు ప్రమాదాలు నివారించడానికి ఈ విధంగా చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ఎక ?కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెలమల ప్రసాదరావు, కానిస్టేబుల్ సురేంద్ర, శ నివాసరావు కూడా పాల్గొన్నారు. 17 ఆర్పీపీ1,2: రామభద్రపురంలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న పోలీసులు

## హ్యాపీ జర్నీ సేఫ్ జర్నీ: ఎస్ఐ గణేష్



నెల్లిమర్ల, జనవరి 17, మేజర్‌న్యూస్: ఎస్ఐ బి గణేష్ ఆధ్వర్యంలో ప్రయాణికుల భద్రతకోసం వినూత్న రీతిలో హ్యాపీ జర్నీ- సేఫ్ జర్నీ పేరుతో శనివారం ప్లే కార్డుల ప్రదర్శన నిర్వహించారు. ప్రయాణికులు ప్రమాదాలకు గురికాకుండా ఎస్ఐ రోడ్డపై తన సిబ్బందితో నిలబడి హ్యాపీ జర్నీ- సేఫ్ జర్నీ తో కూడిన ప్లేకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఇలాంటి సూచనలు, సలహాలు వాహనదారులకు ఎంత గానో ఉపయోగపడతాయని, ప్రయాణికుల రక్షణ తమ విధుల్లో ఒక భాగం అని, వారి భద్రతకు జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు.

# సందడిగా ఉమాకామేశ్వర స్వామి జాతర



సరుబుజ్జిలి, జనవరి 17, మేజర్‌న్యూస్: సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో ముక్కనుమ సందర్భంగా శనివారం ఉమాకామేశ్వర స్వామి జాతర నిర్వహించారు. ఈ జాతరకు ఆమదాలవలస, బూర్జ, శ్రీకాకుళం, ఎల్ ఎన్ పేట, జలుమూరు, నరసన్నపేట మండలాలకు చెందిన యాత్రికులు పాల్గొన్నారు. ఉమా కామేశ్వర స్వామి దర్శన అనంతరం జాతరలో ఆనందంగా గడిపి, వారికి కావలసిన సామాగ్రిని కొనుగోలు చేసుకున్నారు. దీంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

## అతివైభముగా సంక్రాంతి సంబరాలు నిరుపేద కుటుంబాలకు నూతన వస్త్రాలు పంపిణీ



రామభద్రపురం, జనవరి 17, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగను పురస్కరించికుని మండలం పాతరేగగ్రామంలో శుక్రవారం సర్పంచ్ ప్రతినిది గోట్టపు. పైడిపునాయుడు ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు100 మందికి నూతన వస్త్రాలు పంపిణీ కార్యక్రమం చేశారు.కొత్తరేగ. సర్పంచ్ కీలపర్తి మురళీ మహిళకు ఆటల పోటీలు. నిర్వహించరు. గ్రామంలోని నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. సంక్రాంతి వంటి పండుగలు అందరూ ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. గ్రామస్తులు ఈ సేవా కార్యక్రమాన్ని పలువురుఅభినందిస్తూ, తెలిపారు.

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో ఉద్యోగాల భర్తీ

శ్రీకాకుళం, జనవరి 17, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో ఖాళీగా ఉన్న డేటా ఎంట్రీ ఆపరేటర్, ఫ్రంట్ ఆఫీస్ కో-ఆర్డినేటర్, రికార్డు అసిస్టెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు విడుదలయ్యాయి. మొత్తం నాలుగు పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పద్ధతిలో భర్తీ చేయనుండగా, ఇందులో రికార్డు అసిస్టెంట్ విభాగంలో రెండు (ఓసి-1, ఎస్సీ-1), మిగిలిన రెండు విభాగాల్లో ఒక్కోటి చొప్పున (ఓసి) ఖాళీలు ఉన్నాయి. ఎంపికైన వారికి పోస్టును బట్టి నెలకు రూ.23,120 నుండి రూ.89,720 వరకు వేతన శ్రేణి వర్తిస్తుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు జిల్లా కోర్టు అధికారిక వెబ్‌సైట్ నుండి దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకుని, పూర్తి చేసిన ఫారమ్‌లను ఈనెల 27వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తులను కేవలం రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ ద్వారా మాత్రమే 'చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, శ్రీకాకుళం' చిరునామాకు పంపాలని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్హతలు, వయోపరిమితికి సంబంధించిన పూర్తి వివరాల కోసం అభ్యర్థులు జిల్లా కోర్టు వెబ్‌సైట్‌ను సంప్రదించగలరు. చివరి తేదీ 27 -1 -2026 .

# ఘనంగా జగన్నాథపురం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం



బొబ్బిలి, జనవరి 17, మేజర్‌న్యూస్: బొబ్బిలి మండలం జగన్నాథపురం గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో ఫైర్ లెవెన్ జట్టు విజేతలుగా నిలవగా, కింగ్ హిట్టర్స్ జట్టు రన్నర్స్‌గా నిలిచింది. ఈ టోర్నమెంట్‌కు సంబంధించిన ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం శుక్రవారం గ్రామంలో ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేట్ గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ రౌతు రామమూర్తి హాజరయ్యారు. అలాగే గ్రామ సర్పంచ్ బొద్దల పద్మ, సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు రౌతు తిరుపతిరావు, బోగి రాజారావు, పంచాయతీ వార్డు మెంబర్ మామిడి మంగమ్మ గారు విజేతలు మరియు రన్నర్స్‌కు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన ఆర్గనైజర్ బోగి సురేష్ ని అతిథులు ప్రత్యేకంగా అభినందించారు. అలాగే మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు గెలుచుకున్న వావిలపల్లి సంతోష్ ను గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో జగన్నాథపురం గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహంగా ప్రోత్సహించారు. గ్రామ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలని పలువురు అభిప్రాయపడ్డారు.

## 500మందినిరు పేదలకు దుస్తులు పంపిణీ



రామభద్రపురం, జనవరి 17, మేజర్‌న్యూస్: సంక్రాంతి సందర్భంగా రామభద్రపురం గ్రామానికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయుడు తూముల దాలియా తన కుమారులు గీతం ప్రొఫెసర్ తూముల దుర్గాప్రసాద్ ఉపాధ్యాయుడు జగదీష్ చేతుల మీదుగా పేదలకు చీరలు దుప్పట్లు, దుస్తులు మూడు లక్షల విలువైన పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు దుస్తులు తీసుకోలేని నిరుపేద కుటుంబాలకు కొత్త దుస్తులు పంపిణీ చేయడంలో తమకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు పేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు తమ సిద్ధంగా ఉన్నామని అన్నారు నిరుపేదలంతా సంక్రాంతి పండుగ ఘనంగా జరుపుకునేందుకు ప్రతి ఏడాది తమ సహకారం అందిస్తామని తెలిపారు రామభద్రపురం మండలంలో వివిధ గ్రామాల నుంచి పేదలంతా దుస్తులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు తూముల వాసు రామభద్రపురం తెలుగుదేశం పార్టీ నాయకుడు తూముల గోపాలకృష్ణ స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# ఈనెల 20న పరవాడ మండల పరిషత్ సమావేశం

పరవాడ ,జనవరి 17, మేజర్‌న్యూస్: ఈనెల 20వ తేదీ మంగళవారం మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ నాయుడు శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశమునకు మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

## స్పందించే హృదయం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభ అవార్డులు



**మునగపాక, జనవరి 17, మేజర్‌న్యూస్:** మండలంలో మంగళవరపు పేట గ్రామంలో స్పందించే హృదయం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన తీర్థ మహోత్సవంలో పదవ తరగతి అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులను, సన్మానించారు, నిర్వాహకులు ఏవీఎన్ మూర్తి మాస్టారు, ఆడారి దక్షిణామూర్తి మాస్టారు, బీశెట్టి ధన శ్రీను మాట్లాడుతూ పదవ తరగతిలో ప్రతిభ చూపి, ప్రభుత్వం ఉద్యోగం పొందిన ముగ్గురు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సన్మానం చేయడం అభినందనీయమని, వీరిని స్ఫూర్తిగా తీసుకొని మిగతా విద్యార్థులు కూడా పోటీ తత్వం వచ్చేలా విద్యార్థులు కృషి చేయాలని అన్నారు, అలాగే గ్రామ సర్పంచ్ ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు, ఆడారి గోవిందరావు మాట్లాడుతూ గ్రామాలలో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో ఎల్లపు సంజీవరావు, ఆడారి జగన్నాధరావు , ఆడారి భాస్కరరావు,మొల్లేటి భాస్కరరావు, గొల్లవిల్లి సత్యనారాయణ, వెలగ కోటేశ్వరరావు, కోయిలాడ ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## తోటాడలో సమాజ సేవకులకు ఘన సత్కారం



**మునగపాక, జనవరి 17, మేజర్‌న్యూస్:** మండలంలోని తోటాడ పంచాయతీ,గవర్ల అనకాపల్లి గ్రామంలో నెహ్రూ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా ముగిశాయి.ఈ సందర్భంగా వైద్య వృత్తి ద్వారా సమాజ సేవ చేస్తున్న గ్రామానికి చెందిన పలువురు వైద్యులతో పాటు ఐఐటీ ర్యాంకర్ దొడ్డి శరవణ్ నాయుడు,ట్రిపుల్ ఐటీ విద్యార్థిని బొడ్డేడ మహిష మహాలక్ష్మి లను ఘనంగా సత్కరించారు.గౌరీ సేవా సంఘం తోటాడ క్లస్టర్ అధ్యక్షుడు పొలమరశెట్టి ఆనందరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పుట్టి ఉన్నత విద్య ద్వారా వైద్య వృత్తిలో కొనసాగుతున్న వారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి సన్మానించడం వారి బాధ్యతను మరింత పెంపొందిస్తుందని అన్నారు.సంక్రాంతి సంబరాల్లో ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయని పేర్కొన్నారు.వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత అన్ని రంగాలలో రాణించాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పొలమరశెట్టి చంద్రరావు(చందు) బృందం ఆలపించిన గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో కొయిలాడ వెంకట్, ఎంపీటీసీలు కాండ్రేగుల వెంకటలక్ష్మి, మద్దాల వీరునాయుడు, పొలమరశెట్టి బాగేశ్వరరావు, ఆళ్ల మహేశ్వరరావు, పొలమరశెట్టి సత్య జగ్గారావు,దాడి శ్రీనివాస్, దొడ్డి కిరణ్, బుద్ధ కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు

## కక్షిదారులు సహకరిస్తే ఫిర్యాదులు సత్వర పరిష్కారం

**: తాసిల్దార్ అంబేద్కర్**



**రావికమతం, జనవరి 17, మేజర్‌న్యూస్:** కక్షి దారులు సహకరిస్తే రెవెన్యూ క్లినిక్ లోని ఫిర్యాదులకు సత్వరంగా పరిష్కరిస్తామని తాసిల్దార్ అంబేద్కర్ శనివారం తెలిపారు గత నెల29 న ప్రారంభించిన రెవెన్యూ క్లినిక్ లు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే అన్నారు. దీనిలో భాగంగా గత నెల 29, జనవరి 5,12 తేదీలలో నిర్వహించిన అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం, రావికమతం తాసిల్దార్ కార్యాలయానికి 29 ఫిర్యాదులు అందేయి అని తెలిపారు. వీటిలో16 ఫిర్యాదులను పరిష్కరించేమని చెప్పారు. సోమవారం ఫిర్యాదు అందిన వెంటనే కక్షిదారులకు నోటీసులు జారీ చేస్తున్నమన్నారు. మంగళవారం ఫిర్యాదుకు సంబంధించి క్షేత్రస్థాయిలో రెవెన్యూ, సర్వే సిబ్బందితో కక్షి దారులు సమక్షంలో విచారణ చేపడుతున్నామని తెలిపారు. తమ విచారణకు ఇరు వర్గాలు హాజరుకానియెడల ఫిర్యాదులకు సత్వరం పరిష్కారం లభించదని ఆయన తెలిపారు

## గత స్మృతులు నెమరు వేసుకున్న పూర్వ విద్యార్థులు



**రావికమతం, జనవరి 17, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం జిల్లా పరిషత్ హై స్కూల్ లో 20 ఏళ్ల క్రిందట 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు శనివారం మళ్ళీ స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లోనే సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గత స్మృతులు ను విద్యార్థులు నెమరు వేసుకున్నారు. వీరు ప్రస్తుతం ఏమి చేస్తున్నది పరస్పరం తెలుపుకున్నారు. వైవాహిక స్థితి, సంతానం వివరాలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా చదువు చెప్పిన అప్పటి ఉపాధ్యాయులను గుర్తు తెచ్చుకున్నారు. వీరి శిక్షణ వలనే జీవితంలో స్థిరపడ్డామని తెలిపారు

## నేడు 5 గ్రామాలలో తీర్థ మహోత్సవాలు



**దేవరాపల్లి, జనవరి 17, మేజర్‌న్యూస్:** మండలంలోని నాగయ్యపేట, ముషిడిపల్లి, వాకపల్లి, ఏ.కొత్తపల్లి, వేచలం గ్రామాలలో తీర్థ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆయా గ్రామాల ఉత్సవ కమిటీ నిర్వాహకులు శనివారం తెలిపారు. పల్లె తీర్థాలతో ఉద్యోగ, జీవనరీత్యా బయట పట్టణాల్లో నివసిస్తున్న పల్లెవాసులంతా పల్లె గ్రామాలకు చేరుకోవడంతో ఆ పల్లెల్లో సందడి నెలకొంటుంది. దీంతో యువత పల్లెకురా ఫ్రెండ్ తీర్థం లో ఎంజాయ్ చేద్దాం అంటూ యువత తీర్థాలలో సందడి చేస్తున్నారు.

## కశింకోటలో కొనసాగుతున్న మెరుపు దాడులు



**కశింకోట(అనకాపల్లి), జనవరి 17, మేజర్‌న్యూస్:** స్థానిక కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం కన్నూరుపాలెం, అచ్చర్ల, పరవాడ పాలెం గ్రామాల అవుట్‌స్కర్ట్స్‌లో నిర్వహిస్తున్న కోడి పందేలు పై పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ దాడులు కశింకోట సీఐ ఏ. స్వామి నాయుడు మార్గదర్శకత్వంలో ఎస్ఐ లక్ష్మణరావు, సిబ్బందిచే నిర్వహించబడినవి. కన్నూరు పాలెం గ్రామం అవుట్‌స్కర్ట్స్‌లో నిర్వహించిన దాడిలో నలుగురు నిందితులు పట్టుబడి, వారి వద్ద నుండి రెండు కోళ్లు, రూ.650 /- నగదు స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. అలాగే అచ్చర్ల గ్రామం అవుట్‌స్కర్ట్స్‌లో నిర్వహించిన దాడిలో ఇద్దరు నిందితులు పట్టుబడి, వారి వద్ద నుండి రెండు కోళ్లు, రూ. 720/- నగదు స్వాధీనం చేసుకున్నారు. పరవాడ పాలెం గ్రామం అవుట్‌స్కర్ట్స్‌లో నిర్వహించిన దాడిలో ఇద్దరు నిందితులు పట్టుబడి, వారి వద్ద నుండి రెండు కోళ్లు, రూ. 680 /- నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ విధంగా మొత్తంగా ఆరుగురు మంది నిందితులు, 6 కోళ్లు, రూ. 2050/- నగదు స్వాధీనం చేసుకొని, సంబంధిత కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని కశింకోట పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## టి. అర్జాపురం ఉద్యోగులను సన్మానించిన గ్రామస్తులు



**రావికమతం, జనవరి 17, మేజర్‌న్యూస్:** మండలం లో టి. అర్జాపురం రామాలయం తీర్థం సందర్భంగా గ్రామంలో వివిధ హోదాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారిని ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ మడగల పాల్గొన, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజన కొండనాయుడు ఆధ్వర్యంలో భారీ స్టేజ్ ఏర్పాటు చేసి ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా కొండ నాయుడు మాట్లాడుతూ గ్రామానికి వచ్చింది వివిధ ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు చేస్తున్న వారందరూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అలాగే ఆయా కొలువులో బాధ్యతగా ఎవరించి గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు.

## నగరపంచాయతీ మేనేజర్ జయరామ్ కి ప్రమోషన్



**నెల్లిమర్ల, జనవరి 17, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల నగర పంచాయతీ మేనేజర్ టి జయరామ్ కి పదోన్నతి లభించింది. ఆయనకి రెవెన్యూ అధికారిగా ప్రమోషన్ లభించింది. జయరామ్ సాలూరు మునిసిపాలిటీ, నెల్లిమర్ల నగరపంచాయతీకి కమిషనర్ గట అదనపు బాధ్యతలు చేపట్టారు. రెవెన్యూ అధికారిగా అనంతపురం జిల్లా గుంతకల్లు మున్సిపాలిటీకి ఆయన బదిలీ అయ్యారు. ప్రమోషన్ పొందిన ఆయనను ఛైర్పర్సన్ బంగారు సరోజిని, కమిషనర్ జనార్ధనరావు, సిబ్బంది అభినందించారు.

## నర్సీపట్నంలో నేడు స్పీకర్ అయ్యన్నపాత్రుడు అభివృద్ధి కార్యక్రమాల షెడ్యూల్



**నర్సీపట్నం, జనవరి 17, మేజర్‌న్యూస్:** రేపు అనగా తేదీ 18-01-2026 (ఆదివారం) నాడు నర్సీపట్నం నియోజకవర్గంలో శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు , టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ మరియు కౌన్సలర్ రాజేష్ పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. కార్యక్రమ వివరాలు: ఉదయం 09:00 గంటలకు వేదిక: ఎన్టీఆర్ స్టేడియం దివంగత మహానేత శ్రీ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించుట. ఉదయం 10:30 గంటలకు వేదిక: బలిఘట్టం బిసి కాలనీ లో శ్రీ నందమూరి తారక రామారావు గారి నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం. మధ్యాహ్నం 12:00 గంటలకు వేదిక: నర్సీపట్నం – శృంగవరం నర్సీపట్నం నుండి శృంగవరం వరకు నిర్మించనున్న.

## క్రికెట్ టోర్నమెంట్లో కృష్ణాపురం గెలుపు



**ఆమదాలవలస, జనవరి 17, మేజర్‌న్యూస్:** మదాలవలస నియోజకవర్గానికి సంబంధించి ఈనెల 11వ తేదీన ఎమ్మెల్యే కూన రవికుమార్ క్రికెట్ పోటీలను ఆమదాలవలస జూనియర్ కళాశాల మైదానంలో ప్రారంభించారు. గత ఐదు రోజుల నుంచి హెరాహెూరీగా సాగిన ఈ క్రికెట్ టోర్నమెంట్లో 42 టీములు పాల్గొనగా అందులో చివరగా నైరా లో గల వెంకటాపురం టీము, కృష్ణాపురం టీం సెమీఫైనల్ లో హెూరాహెూరీగా తలపడగా చివరకు కృష్ణాపురం టీము గెలుపొందారు. ప్రథమ బహుమతిగా 20 వేలుతో పాటు కప్పు బహుకరించారు. రెండవ బహుమతికు రూ. పదివేల రూపాయలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తమ్మినేని విద్యాసాగర్ తో పాటు, సనపల మోహన్ సురేష్, నారా ఈశ్వరరావు, క్రీడాకారులు, క్రికెట్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎం రాయివలస లో సంక్రాంతి సంబరాలు.!



**మెరకముడిదాం, జనవరి 17, మేజర్‌న్యూస్:** మెరకముడిదాం మండలం ఎం రావివలస గ్రామములో ద్రోణాచార్య యూత్ అసోసియేషన్ యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అనేక సంస్కృత కార్యక్రమాలు, ఆటల పోటీలు వ్యాసరచ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరచిన వాళ్లకి సాతాంవలస పి ఎ సి యస్ అధ్యక్షులు పిన్నింటి. అప్పల నాయుడు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి చైర్మన్ అప్పలనాయుడు తో పాటు మండల టీడీపీ ఉపాధ్యక్షుడు పిన్నింటి. సన్యాసి రావు, మరియు గ్రామ పెద్దలు, ఎంప్లాయిస్ యువత మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా జరిగిన వేడుకల్లో ముఖ్యంగా 92 బి93 టెన్త్ క్లాస్ బ్యాచ్ విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

## హ్యాపీ జర్నీ సేఫ్ జర్నీ. ఎస్సై లోకేష్ కుమార్.!



**మెరకముడిదాం, జనవరి 16, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధరాయవలస సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రయనీకుల భద్రతకై వినూత్న రీతిలో హ్యాపీ జర్నీ- సేఫ్ జర్నీ పేరుతో శు క్రవారం ప్లే కార్డుల ప్రదర్శన నిర్వహించారు. ట్రాఫిక్ నియమాలలో ఇదొక భాగమని అన్నారు. ప్రయాణికుల ప్రమాదాలను నివారించేందుకు భాగంలో ఎస్ఐ లోకేష్ కుమార్ రోడ్లపై తన సిబ్బందితో నిలబడి హ్యాపీ జర్నీ- సేఫ్ జర్నీ తో కూడిన ప్లేకార్డులను ప్రదర్శింపజేశారు. రోడ్ల కూడలలో ఈ ప్రదర్శన చేయడంతో వాహనదారులు స్పందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఇలాంటి సూచనలు, సలహాలు వాహనదారులకు ఎంత గానో ఉపయోగపడతాయని, ప్రయాణికుల రక్షణ తమ విధుల్లో ఒక భాగం అని, వారి భద్రతకై గౌరవ జిల్లా ఎస్పీ వారి ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎస్ఐ లోకేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఆమదాలవలస రైల్వే స్టేషన్... రోడ్డు పనుల్లో పురోగతి...

**- పాలకొండ రోడ్డు అభివృద్ధికి ఎనిమిది కోట్లు మంజూరు**
**- గత ప్రభుత్వం లో జరిగిన పనులకు కూడా 16 కోట్ల పాత బకాయిలు విడుదల - కూటమీ ప్రభుత్వం వచ్చాక మొత్తం 24 కోట్లు విడుదల - త్వరలో పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు : ఫలించిన ఎమ్మెల్యే గొండు శంకర్ కృషి**

**శ్రీకాకుళం, జనవరి 17, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస రైల్వే స్టేషన్ రోడ్డు అభివృద్ధికి శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రథమ ప్రాధాన్యత కలిగిన పనిగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, నిరంతరం అధికారులతో పర్యవేక్షిస్తూ, రోడ్ నివాసిత ప్రజలతో సమావేశాలు నిర్వహించి రోడ్డు విస్తరణకు ఒప్పించి, రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. గత ప్రభుత్వంలో పని చేసిన పనులకు సంబంధించిన 16 కోట్ల పెండింగ్ బిల్లులను కూడా కూటమి ప్రభుత్వం వచ్చాక విడుదల చేశామని, కల్వర్టుల నిర్మాణం, శ్రీకాకుళం నగరం పాలకొండ రోడ్డు విస్తరణ, అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది కోట్లు మంజూరు చేస్తూ పరిపాలన అనుమతులు విడుదల చేసింది అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. కూటమీ ప్రభుత్వం వచ్చాక మొత్తం 24 కోట్ల నిదిలులు విడుదల చేశామని. మిగిలిన పనులను కూడాత్వరలో శ్రీకాకుళం ఆమదాలవలస రోడ్డునును విస్తరించి, అభివృద్ధి చేసేందుకు పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. . రోడ్డు అభివృద్ధికి నిరంతరం ప్రేయవేక్షిస్తూ కృషి చేసిన శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్ అధికారులను, ప్రభుత్వ పెద్దలను సమన్వయపరచుకొని అవసరమైన నిధులు రాబట్ట గలిగారు. నగర అభివృద్ధికి, రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం చేసిన కృషిని, ప్రయాణికులు, వాహన చాధకులు ప్రజలు హర్షిస్తున్నారు.



# కొవ్వాడలో రాజమ్మ తల్లికి భక్త నీరాజనం

**- కోట్ల కుటుంబీకుల కులదైవం అయినప్పటికీ ఊరంతా ఏకమై రాజమ్మ తల్లికి మొక్కులు**



**పూసపాటిరేగ, జనవరి 16, మేజర్‌న్యూస్:** ఆ పంచాయతీలో సంక్రాంతి పర్వదినాన గత కొన్నేళ్లగా వినూత్న సాంప్రదాయాన్ని పాటిస్తూ వస్తున్నారు. హిందూ సాంప్రదాయం ప్రకారం పెద్దలకు ఉపవాసాలతో వస్త్రాలతో పాటు వివిధ వంటకాలను నైవేద్యంగా సమర్పిస్తారు, అనంతరం హిందూ దేవుళ్ళ ఆరాధ్యులకు మొక్కుబడులను చెల్లించుకుంటారు. కానీ మండలంలోని కొవ్వాడ పంచాయతీలో భిన్నమైన సాంప్రదాయం గత కొన్నేళ్లుగా ఊరువాడ ఏకమై ఆచారాన్ని పాటిస్తూ వస్తున్నారు. గతంలో ఎప్పటిలాగే కొవ్వాడకు చెందిన ప్రజలంతా కోట్ల వారి కుటుంబీకుల కులదైవమైన రాజమ్మ తల్లి పేరంటాలకు ఓ ప్రత్యేకత ఆ ప్రాంత ప్రజలంతా కొనసాగిస్తూ వస్తున్నారు. ఒకప్పుడు రాజమ్మ తల్లికి కోట్ల కుటుంబీకులే మహిమాన్విత రాజమ్మ తల్లికి ప్రత్యేక పూజలను నిర్వహించేవారు. ఆ పేరంటాల మహిమ ను గుర్తు ఎరిగిన కోట్ల కుటుంబీకులు పేరంటాళ్లకు ప్రత్యేక గుడిని కూడా నిర్మించారు. అయితే ఈ పేరంటాళ్లకు కొవ్వాడకు చెందిన కోట్ల వారి కుటుంబీకులు ప్రతి సంక్రాంతి పర్వదినాన వారి గృహాలలో ఉపవాసాలతో పెద్దలకు నూతన వస్త్రాలను సమర్పించుకొని, వివిధ రకాలైన పిండివంటలను పెద్దలకు నైవేద్యంగా సమర్పించుకునేవారు అనంతరం కోట్ల వారి కుటుంబీకులంతా అదే ఉపవాసాలతో గ్రామ పొలిమేరలో ఉన్న రాజమ్మ గుడికి వచ్చి ఆ పేరంటాళ్లకు కూడా ప్రత్యేకంగా పసుపు కుంకుమలతో పాటు నూతన వస్త్రాలను కూడా సమర్పించుకుంటూ వస్తున్నారు. ఈ అమ్మవారి మొక్కుబడులు చెల్లించిన తర్వాతే తమ గృహాలకు వెళ్లి నివేదించిన వంటకాలను భుజించేవారు. ఇలా చేయడం వలన కోట్ల వారి కుటుంబీకులకు రాజమ్మ తల్లి ఆశీస్సులు మెండుగా ఉండి సకల శుభాలు జరుగుతుండడంతో ఈ ఆచారాన్ని కోట్ల వారి కుటుంబీకులతో పాటు కొవ్వాడ పంచాయతీ యావత్తు విస్తరించడంతో సంక్రాంతి పర్వదినాన రాజమ్మ తల్లికి భక్త నీరాజనం మొక్కుబడులు చెల్లించుకుంటూ వస్తున్నారు. అందులో భాగంగా తాజాగా సంక్రాంతి పర్వదినం గురువారం రోజున పంచాయతీ యావత్తు ఇంటింటికి చెందిన వారంతా నియమనిష్టలతో, ఉపవాసాలతో పెద్దలకు భోగిలను సమర్పించి, అనంతరం వందల సంఖ్యలో గ్రామంలో ఉన్న వారంతా రాజమ్మ తల్లి మొక్కుబడులను తీర్చుకునేందుకు ఉపక్రమించారు. సర్పంచ్ కోట్ల రఘు సారధ్యంలో కోట్ల వారి కుటుంబీకులతో పాటు ఊరు వాడ అంతా ఏకమై అమ్మవారి మొక్కుబడులను తీర్చుకునేందుకు పసుపు కుంకాలతో, నూతన వస్త్రాలను కూడా సమర్పించేందుకు గ్రామ పురవీధుల నుంచి ఊరేగింపుగా రాజమ్మ తల్లి గుడికి చేరుకున్నారు. భక్త నీరాజనం కోలాహల మధ్య తీన్మార్ నృత్యాలతో పాటు బాణాసంచా సామాగ్రితో కొవ్వాడ ఆనందోత్సవంతో ప్రబల తీర్థం ను మైమరిపించినట్లు అయింది. భక్త నీరాజనం సంబరంగా మారడంతో గుడిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. నియమ నిష్టలతో మొక్కుబడులు కూడా చెల్లించుకున్న భక్త నీరాజనం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిమాన్విత శక్తి గల అమ్మవారిగా రాజమ్మ తల్లి నిదర్శనంగా మారడంతో కోట్ల వారి కుటుంబీకులు తో పాటు మిగిలిన కుటుంబాలంతా దర్శించుకొని రాజమ్మ తల్లిని కొలిచి అనంతరం తమ గృహాలకు వెళ్లి ఉపవాస దీక్షలను విరమించే కార్యక్రమం గత కొన్నేళ్లుగా వస్తుందని, ఇలా చేయడం వల్ల అమ్మ వారి ఆశీస్సులు మెండుగా తమ కొవ్వాడ పై ఉంటున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

## సేవా నిరుతి.. జయరాం సొంతం

**- సభ్యుడిగా ఉన్నప్పటికీ వార్డుకే పరిమితం కాకుండా పంచాయతీ కూడా సేవలు విస్తరణ - సంక్రాంతి పర్వదినాన రామాలయం మైక్ సెట్ లకు హార్దిక వితరణ, మరోవైపు పేదలకు వస్త్రదానం**



**పూసపాటిరేగ, జనవరి 16, మేజర్‌న్యూస్:** మండలంలోని చోడమా అగ్రహారం పంచాయతీకి చెందిన 1వ వార్డు సభ్యుడు, సామాజిక సేవ ప్రేమికుడు వాళ్లే జయరాం తన సేవలను విస్తరిస్తూనే ఉన్నారు గతంలో పేదలకు పలు సేవా కార్యక్రమాలను చేపట్టిన జయరాం తాజాగా ఈ సంక్రాంతి పర్వదినాను కూడా తన సొంత సంపాదనలో పంచాయితీ కి చెందినవారికి తోడ్పాటును అందించాలన్న లక్ష్యంతో ఆర్దిక సేవా కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. పంచాయతీ కేంద్రమైన చోడమగ్రహారంలో రామాలయాన్ని నిర్మించినప్పటికీ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించేందుకు మైకు సౌకర్యం లేకపోవడంతో ఉదయ సంధ్యా సమయాలలో గ్రామస్తులకు కొంతమేర లోటు ఏర్పడేది. ఈ విషయాన్ని గ్రహించిన వార్డు సభ్యుడు జయరాం రామాలయం ఉన్న ప్రదేశంలో ఆధ్యాత్మిక శోభ వెల్లువిరియాలని, ఆధ్యాత్మిక భక్తి భావం మరింత పెరగాలంటే ఆలయం వద్ద మైకులను ఏర్పాటు చేయడం ద్వారా రామాలయం వద్ద నిర్వహించే పూజలలో మైక్ సెట్ ను ఏర్పాటు చేయడం ద్వారా ఆధ్యాత్మిక శ్రవణం ప్రజల్లో చేరుతుందని భావించి రూ.30 వేలు విలువచేసే మైక్ సెట్ లను రామాలయంలో సంక్రాంతి పర్వదినాన జయరాం ఏర్పాటు చేశారు అదేవిధంగా సంక్రాంతి పర్వదినాన పురస్కరించుకొని కూడా పేద కుటుంబాల్లో సంతోషాన్ని నింపాలన్న ఉద్దేశంతో ఒక్కో కుటుంబానికి నూతన వస్త్రాలతో పాటు రూ.100 లు చొప్పున ఆర్థిక సాయం కూడా చేశారు. జయరాం ఓ సామాజిక సేవకుడిగా సేవలందిస్తూ పంచాయతీ అభివృద్ధికి, పేదల అభ్యున్నతికి తోడ్పాటును అందించడం పట్ల పలువురు హర్షాతి రేఖాలను వ్యక్తం చేస్తున్నారు.

# మందా సాల్మన్ హత్యను ఖండిస్తూ నిరసన..

● అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డు పై బైఠాయింపు



**జగదాంబ, జనవరి 17, మేజర్‌న్యూస్:** విశాఖ ఎల్.ఐ.సి కూడలి లో ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పల్నాడు జిల్లా,గురజాల అసెంబ్లీ నియోజకవర్గం, పిన్నెల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు మందా సాల్మన్ అత్యంత పాశవికంగా హత్య జరిగింది.కూటమి ప్రభుత్వ హత్య రాజకీయాలకు వ్యతిరేకంగామరియు ఈ రాష్ట్రంలో దళితులు పై జరుగుతునా దాడులు ఖండిస్తూ,జిల్లా ఎస్.సి విభాగం అధ్యక్షుడు బోని శివరామకృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు.అనంతరం రోడ్డుమీద బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు కేకే రాజు మీడియాతో మాట్లాడాతూ ఎన్నికల్లో గెలిచిన మొదటి రోజు నుంచే రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్సార్సీపీ కార్యకర్తలను, పార్టీ పట్ల సానుభూతి కలిగిన వారిని పద్ధతి ప్రకారం లక్ష్యంగా చేసుకుని హత్యలు చేస్తున్నారని ఆరోపించారు. దళితులు అంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చులకన భావమేనని, అందుకే దళితులపై దాడులు పెరిగాయని విమర్శించారు. టీడీపీ నేతల అరాచకాలను తట్టుకోలేక అనేక గ్రామాల్లో దళితులు గ్రామాలు వదిలి వెళ్లే పరిస్థితి నెలకొందని అన్నారు.సంక్రాంతి పండగకు భార్య ఆరోగ్యం కోసం గ్రామానికి వచ్చిన మందా సాల్మన్‌ను అత్యంత దారుణంగా హత్య చేయడం అమానుషమని మండిపడ్డారు.దళితులపై జరుగుతున్న ఈ దాడులు పిరికిపంద చర్యలేనని స్పష్టం చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాలరాసి, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు.ఈ అరాచకాలపై దళితులందరూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. దళితులకు, బాధిత కుటుంబాలకు వైయస్సార్సీపీ పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చివరిగా మందా సాల్మన్ హత్యను వైయస్సార్సీపీ తీవ్రంగా ఖండిస్తోందని,ఈ హత్యకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకునే వరకు పార్టీ తరపున పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మాల, మాదిగ రెల్లి, కులాలకు చెందిన దళితుల సంక్షేమం కోసం విశేషంగా పాటుపడ్డారు. దళిత సామాజిక వర్గానికి ఉప ముఖ్యమంత్రి, మంత్రి, ఎంపీ,ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ వంటి కీలక పదవులతో పాటు జిల్లా పరిషత్ చైర్మన్,జడ్పీటీసీ,ఎంపీపీ, ఎంపీటీసీ,సర్పంచ్ స్థాయిల వరకు విస్తృతంగా అవకాశాలు కల్పించి,వారి రాజకీయ,సామాజిక–ఆర్థిక అభివృద్ధికి గణనీయమైన దోహదం చేశారు. ఈ సమానత్వ పాలనను చూసి ఓర్వలేక చంద్రబాబు నాయుడు దిగజారి రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు మోల్లీ అప్పారావు , శాసన మండలి సభ్యులు కుంభ రవిబాబు, ఎస్.ఇ.సి సభ్యులు సతీష్ వర్మ, పీలా వెంకటలక్ష్మి , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పళ్ళ దుర్గారావు, దుంపల పొడి శ్రీనివాసరావు, రాష్ట్ర పార్టీ కమిటి అధికార ప్రతినిధి కొండ రాజీవ్ గాంధీ , రాష్ట్ర పార్టీ అనుబందం విభాగలు స్థాయి అధ్యక్షులు జాన్ వెస్లీ , పేర్ల విజయ చంద్ర, రాష్ట్ర అనుబంధం కార్య నిర్వాహక అధ్యక్షులు ఇరు అనురాధ , చిన్న జానకిరామ్, జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులుపివి సురేష్, పేడాడ రమణకుమారి , బొండా ఉమేశ్వరరావు, సంకాబత్తుల ప్రసాద్, రాయిపు రెడ్డి అనిల్ కుమార్, కటికల కల్పన, వంకాయల మారుతి ప్రసాద్, దేవరకొండ మార్కండేయులు, పార్టీ నాయకులు శశికళ, ఎండి షరీఫ్, బిపన్ కుమార్ జైన్, కోన శంకర్, రీసన్ రాదా, మరియు దాస్ , పీతల వాసు, తారీ రవితేజ, బద్రి, గోవింద్, విక్టర్, చొల్లంగి నాగేశ్వరరావు , సుకుమారు, లక్ష్మణ్, చిన్న, సురేష్, సత్యనారాయ పాల్గొన్నారు.



# నేడు అప్పన్న పుష్కరిణిలో తెప్పోత్సవము

● తరలిరానున్న వేలాదిగా భక్తజనం

● వైభవంగా అప్పన్న తెప్పోత్సవము..

**సింహాచలం, జనవరి 17, మేజర్‌న్యూస్:** సింహాచలం లో కొలువైన శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానంలో ఆదివారం నిర్వహించిన తెప్పోత్సవం అత్యంత వైభవంగా జరిపేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు. కొండదిగువన గల పవిత్ర వరాహ పుష్కరిణి వద్ద జరిగిన ఈ ఉత్సవాన్ని వీక్షించేందుకు వేలాది మంది భక్తులు తరలిరానున్నారు. స్వామివారి జలవిహార దర్శనం భక్తులను భక్తి పరవశులను చేస్తుంది.ఆదివారం తెల్లవారుజామున సుమారు గం.03.30లకు శ్రీ స్వామి వారు కొండపై ఉన్న దేవాలయం నుంచి బయలుదేరి మెట్ల మార్గం ద్వారా వరాహ పుష్కరిణికి వేంచేశారు. ఈ ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు మార్గమంతా బారులు గా తీరారు. మంగళ వాయిద్యాలు, మంత్రోచ్ఛారణల నడుమ స్వామివారి పాదస్పర్శతో కొండదిగువ ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటుంది.సాయంత్రం సుమారు గం.05.00ల అనంతరం వరాహ పుష్కరిణిలో శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైవుతుంది. పుష్పాలంకరణతో అలంకరించిన తెప్పపై స్వామివారి విహారం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. దీపాల కాంతులతో, భక్తుల జయజయధ్వానాలతో పుష్కరిణి



పరిసర ప్రాంతం దివ్య వాతావరణాన్ని సంతరించుకుంటుంది.తెప్పోత్సవం అనంతరం శ్రీ స్వామి వారి గ్రామ తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. అనంతరం స్వామి వారు మళ్లీ మెట్ల మార్గం ద్వారా కొండపై ఉన్న దేవాలయానికి వేంచేస్తారు. ఈ సందర్భంగా భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించి తరిస్తారు.ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థాన అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు ఇప్పటికే చేశారు. భక్తులు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ పవిత్రోత్సవాన్ని విజయవంతం చేసినట్లు దేవస్థానం పేర్కొంది. తెప్పోత్సవ వైభవం సింహాచల క్షేత్రానికి మరోసారి ప్రత్యేక శోభను తీసుకొచ్చిందని భక్తులు కొనియాడుతున్నారని ఆలయ ఈవో తెలిపారు.

# విశాఖలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పర్యటన

## రక్షణ రంగ ప్రాజెక్టులపై కీలక సమీక్ష

**విశాఖపట్నం, జనవరి 17, మేజర్‌న్యూస్:** ఈ నెల 19 నుంచి 21 వరకు విశాఖ నగరంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ మూడు రోజులపాటు పర్యటించనుంది. ఎంపీ రాధామోహన్ సింగ్ అధ్యక్షతన 9 మంది సభ్యులతో కూడిన కమిటీ విశాఖకు రానుంది.ఈ కమిటీలో ప్రముఖ ఎంపీలు రాహుల్ గాంధీ, జగదీశ్ శెట్టర్, మహ్మద్ హనీఫా తదితరులు సభ్యులుగా ఉన్నారు. దేశ రక్షణ రంగానికి సంబంధించిన కీలక అంశాలపై సమగ్ర అధ్యయనం చేయడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా తెలుస్తోంది.ఈ నెల 19న రాత్రి బెంగళూరు నుంచి విమాన మార్గంలో విశాఖ చేరుకోనున్న కమిటీ, మరుసటి రోజు అంటే 20న నగరంలోని ఎన్ఎస్టీఎల్ కేంద్రాన్ని సందర్శించనుంది. ఈ సందర్భంగా డీఆర్డీవో ఆధ్వర్యంలో కొనసాగుతున్న అత్యాధునిక రక్షణ ప్రాజెక్టులు, పరిశోధన కార్యక్రమాలపై కమిటీ సభ్యులు అధికారులతో విస్తృతంగా చర్చించనున్నారు.అనంతరం భారత కోస్ట్ గార్డ్ కేంద్రాన్ని కూడా సందర్శించనున్న కమిటీ, తీరప్రాంత భద్రత, సముద్ర మార్గాల రక్షణలో కోస్ట్ గార్డ్ పోషిస్తున్న కీలక పాత్ర, ఆధునికీకరణ చర్యలపై సమీక్ష చేయనుంది.ఈ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పర్యటనతో జాతీయ రక్షణ రంగంలో విశాఖ ప్రాధాన్యం మరింత పెరగనుందని, అలాగే కేంద్ర ప్రభుత్వ విధాన రూపకల్పనకు ఈ సందర్శన దోహదపడనుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

# డా.సుంకర ఆదినారాయణరావు అస్తమయం..



**విశాఖపట్నం, జనవరి 18, మేజర్‌న్యూస్:** ఆర్థోపెడిక్ వైద్య రంగానికి దశాబ్దాల పాటు అపూర్వ సేవలందించిన ప్రముఖ ఎముకల వైద్య నిపుణుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. సుంకర ఆదినారాయణరావు (86) శనివారం తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మరణంతో వైద్య లోకంలో తీరని లోటు గా ఏర్పడింది. డా. ఆదినారాయణరావు రాణి చంద్రమణి దేవి ప్రభుత్వ ఆర్థోపెడిక్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా సుదీర్ఘకాలం సేవలందించి, ప్రభుత్వ వైద్య సేవలకు విశేష గౌరవాన్ని తీసుకొచ్చారు.పరిమిత వనరులతోనూ అత్యుత్తమ వైద్య సేవలు అందించవచ్చని నిరూపించిన అరుదైన వైద్యుడిగా ఆయన గుర్తింపు పొందారు.తన వైద్య జీవిత కాలంలో సుమారు 20 లక్షల మందికి పైగా ఆర్థో సంబంధిత వ్యాధులకు చికిత్సలు అందించిన ఆయన, వేలాది మంది పేద రోగులకు ఆశాజ్యోతి అయ్యారు.వైద్య వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా సామాజిక బాధ్యతగా భావించిన ఆయన సేవలు అనేక తరాలకు ఆదర్శంగా నిలిచాయి.వైద్య రంగానికి చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 2022లో ఆయనను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.ఈ అవార్డు ఆయన వ్యక్తిగత విజయమే కాకుండా ప్రభుత్వ వైద్య రంగానికి వచ్చిన గౌరవంగా వైద్య వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఆయన సతీమణి డా. శశిప్రభ గైనకాలజిస్ట్‌గా సేవలందిస్తూ వైద్య సేవల కొనసాగిస్తున్నారు. డా. ఆదినారాయణరావు మరణవార్తతో వైద్యులు, రాజకీయ, సామాజిక ప్రముఖులు సంతాపం తెలిపారు.ఆయన సేవలను స్మరించుకుంటూ అనేక మంది రోగులు కన్నీటి నివాళులు అర్పిస్తున్నారు.డా. ఆదినారాయణరావు గారు తన వెనుక అపారమైన సేవా వారసత్వాన్ని వదిలి వెళ్లారు.ఆయన జీవితం -- వైద్య రంగానికి అంకితమైన ఒక మహనీయుడి కథగా చిరస్థాయిగా నిలిచిపోతుందని వైద్యులు చెబుతున్నారు.

## డి ఆర్ ఏం తిలారు నుండి పుండి స్టేషన్ వరకు ఉన్న ప్రధాన లైన్‌ను తనిఖీ



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 17, మేజర్‌న్యూస్:** డివిజనల్ రైల్వే మేనేజర్, వాల్తైర్ డివిజన్, లలిత్ బోహ్రా, తిలారు నుండి పుండి స్టేషన్ వరకు ఉన్న ప్రధాన లైన్‌ను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా, డి ఆర్ ఏం స్టేషన్‌లలో సర్క్యులేటింగ్ ఏరియాలు, యార్డులు, వంటి మౌలిక సదుపాయాలను పరిశీలించారు. స్టేషన్‌లలో సిబ్బంది సౌకర్యాలు, భద్రతా చర్యలు, అభివృద్ధి కార్యకలాపాలు, సిగ్నలింగ్ సిస్టమ్‌లు, పాయింట్లు మరియు క్రాసింగ్‌లు, యార్డ్ రీమోడలింగ్, ఎల్ సి గేట్లు మరియు ఫూట్ ఓవర్ బ్రిడ్జ్‌లను. ఎఫ్ ఒ బి ఎస్ కూడా తనిఖీ చేశారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ పనుల పురోగతి, మౌలిక సదుపాయాల అప్‌గ్రేడ్‌లు మరియు ప్రయాణీకుల సౌకర్యాన్ని బలోపేతం చేయడానికి కొత్త లైన్ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. సిబ్బంది సౌకర్యాలను కూడా వివరంగా తనిఖీ చేశారు.

## 10వ తరగతి గోష్ఠినీ పూర్వ విద్యార్థుల కలయిక

### 22 సంవత్సరాల తర్వాత స్నేహ సమ్మేళనం



**పద్మనాభం, జనవరి 17, మేజర్‌న్యూస్:** 2003--2004 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు, 22 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకుని స్నేహాన్ని, జ్ఞాపకాలను పునరుద్ధరించుకునే ఉద్దేశంతో ఒక ప్రత్యేక గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, అప్పటి ఉపాధ్యాయుల సేవలను స్మరించుకున్నారు. ఉపాధ్యాయులకు అందరికీ సన్మాన కార్యక్రమం,ఒక జ్ఞాపిక ఇచ్చి అద్భుతంగా నిర్వహించారు. విద్యార్థి దశలో మొదలైన స్నేహ బంధం కాలాన్ని దాటి ఇప్పటికీ అటువంటిదే కొనసాగుతోందని ఈ సమావేశం మరోసారి చాటి చెప్పింది. ఈ కార్యక్రమంలో భాగంగా అనుభవాలను పంచుకోటం, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫోటో ప్రదర్శన, మరియు స్నేహితులతో సరదా క్షణాలు నిర్వహించబడ్డాయి. వివిధ వృత్తులు, బాధ్యతల్లో ఉన్నప్పటికీ అందరూ ఒక్క కుటుంబంలా కలిసి ఆనందంగా గడపడం ఈ సమావేశానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ గెట్‌టుగెదర్ ద్వారా పాత స్నేహాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## కుటుంబ, సామాజిక బంధాలను బలోపేతం చేసేందుకు పండుగలు దోహదపడతాయి

### : డాక్టర్ జగన్ మోహన్



**సీతానగరం, జనవరి 17, మేజర్‌న్యూస్:** పూర్వీకుల కాలం నుండి ఆనవాయితీగా వస్తున్న పండుగలు కుటుంబ , సామాజిక బంధాలను బలోపేతం చేసేందుకు దోహదపడతాయని జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. బూర్జ గ్రామంలో భోగి, సంక్రాంతి వేడుకల్లో కుటుంబ సభ్యులు ,గ్రామస్తులతో కలిసి పాల్గొన్నారు. ఇంటి ముంగిళ్లలో సంక్రాంతి పండుగ సాంప్రదాయాలు ఉట్టి పడేలా మహిళలు రంగులతో ముగ్గులు వేశారు. చిన్నా, పెద్ద,యువత అంతా ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందడి చేశారు. చిన్నారులు నృత్యాలతో అలరించారు. డాక్టర్ జగన్ మోహన్ రైతు వేషధారణలో ట్రాక్టర్ నడుపుతూ అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పంటలు బాగా పండి ఇండ్లకు వచ్చే సమయమని సంక్రాంతి పండుగలో ప్రకృతి, పూర్వీకులను ఆరాధిస్తారని,నూతనత్వానికి స్వాగతం పలికుతూ ఆత్మ విశ్వాసాన్ని కలిగిస్తుందన్నారు. పండుగలు మానసిక,సామాజిక,శారీరక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని,ఒత్తిడి ఆందోళన నుండి విరామం లభించి, ప్రశాంతతను,సానుకూల దృక్పథాన్ని అందిస్తాయన్నారు. సంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహించి కుటుంబ, సామాజిక బంధాలను బలోపేతం చేసి మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. అలాగే సంప్రదాయ వంటకాలు ఆరోగ్యకరమని తెలిపారు. మన పండుగ ఆచారాలను భావి తరాలకు అందివ్వడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ హేమాక్షి, సాలూరు యూనియన్ బ్రాంచ్ మేనేజర్ డి. రాజశేఖర్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చొల్లంగి అమావాస్య...కోటి జన్మల పాప హారిణి



- పుష్య మాసంలోని ఆఖరి రోజు వచ్చే అమావాస్య చొల్లంగి అమావాస్య
- నేడు చొల్లంగి అమావాస్య
- జ్యోతిష్య ప్రవీణ వేమకోటి సుబ్బలక్ష్మీనరసింహశర్మ
- చొల్లంగి గ్రామం ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం...వి ఎస్ ఎల్ ఎన్ శర్మ

**గరుగుబిల్లి, జనవరి 17, మేజర్‌న్యూస్:** పుష్య మాసములోని ఆఖరి రోజు వచ్చే అమావాస్యను చొల్లంగి అమావాస్య లేదా మౌని అమావాస్య అంటారు. ఈచొల్లంగి అమావాస్య చాలా విశేషమైనది శ్రీమహావిష్ణువు వైద్య నారాయణుడిగా, వీర రాఘవు నిగా ఆవిర్భవించిన రోజు కూడా చొల్లంగి అమావాస్యనే. అందుకే ఈ రోజున ఎంత భక్తిశ్రద్ధలతో విష్ణువును పూజిస్తామో అంత చక్కని ఫలితం వస్తుందని శాస్త్రంలో చెప్పడం జరి గిందని వేమకోటి జ్యోతిష్యాలయం జ్యోతిష్య ప్రవీణ, వాస్తు ఆచార్య, సంఖ్యాశాస్త్ర విశారద, సువర్ణ ఘంటా కంకణ ధారణ సన్మాన గ్రహీత మరియు ఆరామ ద్రావిడ సంఘ అధ్యక్షులు బ్రహ్మశ్రీ వేమకోటి సుబ్బలక్ష్మీనరసింహశర్మ వెల్లడించారు. ఈమేరకు ఆది వారం చొల్లంగి అమావాస్య అని ఈ అమావాస్య చాలా పర్వదినము అని వివరించా రు. ఈ అమావాస్యకు రోగ హరణ శక్తి ఉంటుందన్నారు. ఎవరైనా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఈచొల్లం గి అమావాస్యనాడు ముందుగా ప్రసాదమును తయారుచేసి విష్ణు సహస్ర నామశీ పారాయణం చేస్తూ దీపం పెట్టాలన్నారు. దీపం కొం డెక్కిన తదుపరి ప్రసాదమును ఇంటిలో ప్రతి ఒక్కరూ తీసుకోవాల న్నారు. చొల్లంగి గ్రామం చాలా ప్రసిద్ధి చెందిన పుణ్య క్షేత్రముగా గోదావరి నది సముద్రంలో కలుస్తున్న సంఘమ స్థలముగా ప్రసిద్ధికెక్కిం దన్నారు. ఈమౌని అమావాస్యనాడు ఇక్కడ పెద్ద ఎత్తు న జాతర జరుగుతో ంది. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిస్సా ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించడం జరుగుతుంద న్నారు. ఈరోజు ఎవరైతే పితృదేవతలకు తిలా తర్పణాలు, పిండ ప్రదానాలు చేస్తారో వారికి పితృ దోషాలు తొలగు తాయని వేమకోటి జ్యోతిష్యాలయం జ్యోతిష్య ప్రవీణ వేమకోటి సుబ్బ లక్ష్మీనరసింహశర్మ తెలిపారు.

## ఐటీ పెట్టుబడులతో విశాఖ రియల్ ఎస్టేట్‌కు జోరు

### రుషికొండ-కపులుప్పాడ కారిడార్‌లో అద్దెలు బలపడుతూ, 2BHK/3BHK డిమాండ్ పెరుగుతోంది

### : క్రెడాయ్ అధ్యక్షుడు ఈ. అశోక్ కుమార్



**విశాఖపట్నం, జనవరి 17, మేజర్‌న్యూస్:** విశాఖలో ఐటీ రంగంలో వరుసగా వస్తున్న భారీ పెట్టుబడులు నగర రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు కొత్త ఊపునిస్తున్నాయి. ఐటీ కారిడార్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో ఇళ్ల విక్రయాలు వేగంగా జరుగుతుండగా, అద్దెలు బలపడుతున్నాయి. రుషికొండ, కపులుప్పాడ, మధురవాడ, యెండాడ వంటి ప్రాంతాల్లో ఇళ్లపై ఎంక్వైరీలు గణనీయంగా పెరిగినట్లు డెవలపర్లు, ప్రాపర్టీ కన్సల్టెంట్లు చెబుతున్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్, యాక్సెంచర్ వంటి సంస్థల ప్రాజెక్టులు, డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) మౌలిక సదుపాయాలపై పెరుగుతున్న ఆసక్తి-ఇవన్నీ విశాఖలో నివాస, వాణిజ్య రియల్ ఎస్టేట్‌కు దీర్ఘకాల డిమాండ్‌ను తీసుకువచ్చే కారకాలుగా మారుతున్నాయని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ అధ్యక్షుడు ఈ. అశోక్ కుమార్ మాట్లాడుతూ, "విశాఖ రియల్ ఎస్టేట్ వృద్ధి ఇప్పుడు ఉద్యోగాలు, స్థిరమైన జీతాల ఆధారంగా సాగుతోంది. ఇది తాత్కాలిక సెంటిమెంట్ మార్కెట్ కాదు. ఉద్యోగాలే డిమాండ్‌కు అసలు బలం," అని అన్నారు. "ఉపాధి ఆధారంగా పెరుగుతున్న నగరాల్లో ఇళ్ల అవసరం స్థిరంగా పెరుగుతుంది. అద్దెలు నిలకడగా ఉంటాయి. కొత్త ప్రాజెక్టుల ప్లానింగ్‌కు స్పష్టత వస్తుంది," అని పేర్కొన్నారు. రుషికొండలోని ఐటీ హిల్స్ వద్ద టీసీఎస్‌కు 21.16 ఎకరాలు కేటాయించారు. రూ. 1,370 కోట్ల పెట్టుబడితో నిర్మించనున్న క్యాంపస్ ద్వారా 12 వేల వరకు ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తాత్కాలిక కార్యకలాపాలు ఇప్పటికే ప్రారంభమైనట్లు సమాచారం. కపులుప్పాడలో కాగ్నిజెంట్ రూ. 1,583 కోట్ల పెట్టుబడితో 8,000 సీట్ల శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఇన్ఫోసిస్ మధురవాడ--యెండాడ కారిడార్‌లో శాశ్వత క్యాంపస్ దిశగా కదులుతుండగా, యాక్సెంచర్ కూడా విశాఖలో కొత్త కేంద్రాన్ని ప్రతిపాదించినట్లు వర్గాలు తెలిపాయి. "పెద్ద ఐటీ క్యాంపస్ ఆపరేషన్స్ ప్రారంభమైన వెంటనే మొదటి ప్రభావం అద్దెలు, ఆక్యుపెన్సీలోనే కనిపిస్తుంది," అని అశోక్ కుమార్ తెలిపారు. "క్యాంపస్‌లు పూర్తయ్యే ముందే ఉద్యోగులు నగరానికి మారుతారు. అప్పుడు 2దీఃఖ, 3దీఃఖ ఇళ్లపై డిమాండ్ పెరుగుతుంది. ముఖ్యంగా గేటెడ్ కమ్యూనిటీల్లో తక్షణ స్పందన కనిపిస్తోంది," అని చెప్పారు. రియల్ ఎస్టేట్ వృద్ధి కేవలం ఇళ్లకే పరిమితం కాకుండా వాణిజ్య రంగానికీ విస్తరిస్తుందని జ=జుణూ× పేర్కొంది. "ఐటీ వర్క్‌ఫోర్స్ పెరిగితే గ్రేడ్-ఏ ఆఫీస్ స్పేస్‌లు, కో-వర్కింగ్ సెంటర్లు, ట్రైనింగ్ హబ్‌లు, రిటైల్, ఫుడ్ అండ్ బేవరేజ్ విభాగాల్లో రోజువారీ ఫుట్‌ఫాల్స్ పెరుగుతాయి. ఇది నగర ఆర్థిక వ్యవస్థకు కూడా స్థిరమైన ప్రోత్సాహం," అని కుమార్ అన్నారు. దీప్రాపర్టీ విశ్లేషకుల ప్రకారం, పెద్ద క్యాంపస్ ప్రకటనల తర్వాత ఉద్యోగ కేంద్రాలకు అనుసంధానమైన ప్రాంతాల్లో భూమి ధరలు "ల్యాండ్ వాల్యూ రీసెటు అయ్యే అవకాశం ఉంది. ప్రారంభ దశలో లేఅవుట్లు, ప్లాట్లలో చలనం పెరిగి, ఆపై అపార్టుమెంట్లు, విల్లాలు మధ్యకాలంలో ఊపందుకుంటాయని అంచనా. "ఐటీ పెట్టుబడులు, కనెక్టివిటీ మెరుగుదల, ప్రణాళికాబద్ధ పట్టణ విస్తరణ కలిసి విశాఖను నిర్మాణాత్మక వృద్ధి దశలోకి తీసుకెళ్తున్నాయి. నగరం ఇప్పుడు అంచనా వేయగల ఉద్యోగాధారిత రియల్ ఎస్టేట్ మార్కెట్‌లా మారుతోంది," అని అశోక్ కుమార్ తెలిపారు.